ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

అన్నమయ్య

జిల్లా వార్తలు

5

శుక్రవారం 6 సెప్టెంబరు 2024

విజ్ఞానాభివృద్ధికి పునాది గురువు

- విద్యార్థులను తీర్చిదిద్దేది గురువులే
- కలెక్టర్ చామకూరి శ్రీధర్
- రాయచోటిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినులు





ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్... కార్యక్రమానికి హాజరైన జిల్లాలోని ఉపాధ్యాయులు

రాయచోటిటౌన్, సెప్టెంబరు 5: విజ్ఞానాభివృద్ధికి గురువు పునాదిలాంటివారని, నా ఉన్నతికి దోహదపడింది కూడా గురువులేనని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని లయ గార్డెన్స్‌లో భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం (ఉపాధ్యాయ దినోత్సవ) వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, డీఈవో శివప్రకాశ్‌రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పురాతన కాలం నుంచి సమాజంలో గురువును స్మరిస్తూ వారి ప్రాముఖ్యతను, విద్య పూర్తయిన తర్వాత గురువును సత్కరించే చక్కని సంస్కారం కలిగిన సమాజం మనది అన్నారు. నేను ఈ రోజు జిల్లా కలెక్టర్‌గా మీ ముందు ఉన్నానంటే దానికి కారణం నా తల్లిదండ్రులతో పాటు నాకు విద్య నేర్పిన గురువులే మూలం అన్నారు. ఒక సాధారణ ప్రభుత్వ పాఠశాల నుంచి ఈ స్థాయికి నేను రావడానికి నా గురువులే కారణమని, నాకు విద్య నేర్పిన గురువులందరికీ ఈ శుభసమయాన పాదాభివందనాలు చేస్తున్నానన్నారు. 21వ శతాబ్దంలో మనం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ముందుకు వెళ్తున్నామని, నేటి తరం విద్యార్థులకు అవసరమైన డిజిటల్ లెర్నింగ్, నూతన టెక్నాలజీల పట్ల మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు నిరంతరం వారి నైపుణ్యాలను పెంపొందించుకుని వాటిని విద్యార్థులకు అందించడం చాలా అవసరమని ఆయన సూచించారు. విద్యార్థుల ఎదుగుదలకు నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులందరూ భావిభారత నవసమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎంతో అత్యున్నత పదవిలో ఉన్న వారైనా ఉపాధ్యాయుల గొప్పదనాన్ని గుర్తెరిగి గౌరవిచడం మన సంస్కృతి అన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 81 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో పాటు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి ఘనంగా సత్కరించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, నోబెల్ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాసరాజు, పీఈటీల అసోషియేషన్ నేతలు నరసరాజు, రెడ్డెయ్య, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా బాధ్యులు మడితాటి నరసింహారెడ్డి, జిల్లా అధికారులు, ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే

గురుపూజోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వారిలో 81 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఇందులో జ్యోతిర్మయి (ప్రిన్సిపాల్, రాయచోటి డైట్), సుబ్బారెడ్డి (హెచ్‌ఎం, జడ్పీహెచ్‌ఎస్, మదనపల్లె), రవీంద్రనాయక్ (ఎంఈవో-2, సుండుపల్లె), నటరాజన్ (హెచ్‌ఎం, పీలేరు ప్రభుత్వ పాఠశాల), చంద్రకళ (హెచ్‌ఎం, జడ్పీహెచ్‌ఎస్, దేవళచెరువు), లక్ష్మీదేవి (హెచ్‌ఎం, చెర్లోపల్లె, రాజంపేట), క్రిష్ణయ్య (చెన్నముక్కపల్లె, రాజంపేట), అన్సర్‌బాషా (జడ్పీహెచ్‌ఎస్, మదనపల్లె), భాస్కర్‌రెడ్డి (జడ్పీహెచ్‌ఎస్, బి.కొత్తకోట), దేవకమ్మ (జడ్పీహెచ్‌ఎస్, మదనపల్లె), జయచంద్రయ్య (మట్లిపెద్దూరు, వీరబల్లి), రెడ్డెయ్య (నీలకంఠ్రావుపేట హైస్కూల్), రాజునాయక్ (ఓబులవారిపల్లె హైస్కూల్), స్లీవమ్మ (రాజంపేట ఎంపీపీఎస్), పార్థసారధి (వత్తలూరు జడ్పీ హైస్కూల్), జయప్రకాశ్ (కొత్తమంచూరు హైస్కూల్, వాల్మీకిపురం), దేవప్రసాదురెడ్డి (సంబేపల్లె హైస్కూల్), వెంకటరమణనాయక్ (పీలేరు కొత్తపల్లె హైస్కూల్), హేమలత (రామసముద్రం ఎంపీపీ స్కూల్), రమణయ్య (గరుగుపల్లె హైస్కూల్, రాయచోటి) అవార్డులు అందుకున్నారు.

అలాగే రామలింగారెడ్డి (మోటకట్ల హైస్కూల్, సంబేపల్లె) బుక్కె లలిత (రాయయుడు కాలనీ యూపీ స్కూల్, రాయచోటి), ప్రసాదు (నడిపిచెర్ల హైస్కూల్), మాధురి (రైల్వేకోడూరు హైస్కూల్), నాగేంద్రబాబు (సుండుపల్లె హైస్కూల్), కమాల్‌బాషా (బురకాయలకోట హైస్కూల్), మల్లేశ్వరి (అడివికమ్మపల్లె హైస్కూల్), రమేష్‌బాబు (గొర్లముదివీడు హైస్కూల్), వెంకటరమణరాజు (బోయినపల్లె హైస్కూల్), అత్విక్ కరీమాన్ (మడితాడు హైస్కూల్), మురళీకుమార్ (పెద్దజంగంపల్లె హైస్కూల్), సుధాకర్ (మల్లెల యూపీ స్కూల్, పీటీఎం), శోభారాణి (బండపల్లె యూపీ స్కూల్), షఫీవుల్లాబాషా (లక్కిరెడ్డిపల్లె ఉర్దూ హైస్కూల్), రామాంజనేయులురెడ్డి (గుంతరాచపల్లె హైస్కూల్), అరుణకుమారి (వెంకటరాజుపల్లె హైస్కూల్), బుక్కె విజయాబాయి (మహబూబ్‌నగర్ ఉర్దూ యూపీ స్కూల్, రాయచోటి), రామయ్య (కోడూరు హైస్కూల్), విజయవర్మ (కోడూరు హైస్కూల్), వీరాంజనేయులు (చాకిబండి హైస్కూల్), నాగరాజునాయక్ (సుండుపల్లె హైస్కూల్), ఓబులేసు (మన్నూరు హైస్కూల్), కృపాకర్‌నాయుడు (రెడ్డివారిపల్లె హైస్కూల్), శ్రీనివాసవర్మ (ఆకేపాడు హైస్కూల్) అవార్డులు అందుకున్నారు.

అలాగే భారతి (మదనపల్లె హైస్కూల్), ఫణీంద్ర (మదనపల్లె హైస్కూల్), రాణికుమారి (సరస్వతిపల్లె ఎంపీపీ స్కూల్), పురుషోత్తం (అనంతరాజుపేట ఎంపీపీ స్కూల్), రెడ్డెయ్యరాజు (సంబేపల్లె ఎంపీపీ స్కూల్), ఉమామహేశ్వర్ (ఆర్ ఉప్పర్‌పల్లె ఎంపీపీ స్కూల్), రాధాక్రిష్ణయ్య (తిప్పాయపల్లె ఎంపీపీ స్కూల్), ముక్తార్ అహ్మద్ (తరిగొండ యూపీ స్కూల్), రఫీక్‌ఖాన్ (శిబ్యాల ఎంపీపీ స్కూల్), మల్లికార్జున (మద్దేలవాండ్లపల్లె ఎంపీపీ స్కూల్), పల్లం ఉమాదేవి (నల్లపరెడ్డిపల్లె ఎంపీపీ స్కూల్), షేక్ అంజాద్‌బాషా (సిద్దారెడ్డిగారిపల్లె ఎంపీపీ స్కూల్), మనోహర్ (ఓబుల్‌రెడ్డిగారిపల్లె ఎంపీపీ స్కూల్), మూడే సిద్దునాయక్ (సుండుపల్లె ఎంపీపీ స్కూల్), అంజనమ్మ (గోరికుంటపల్లె ఎంపీపీ స్కూల్), పిచ్చిరెడ్డి చీకటివాండ్లపల్లె ఎంపీపీ స్కూల్), అమృతవల్లి (సరస్వతిపల్లె ఎంపీపీ స్కూల్), వెంకటేశ్వర్లు (వేములవాండ్లపల్లె ఎంపీపీ స్కూల్), వెంకటసుబ్బమ్మ (సీతారామపురం ఎంపీపీ స్కూల్), నూరేమోహిన్ (రాయుడుకాలనీ ఉర్దూ యూపీ స్కూల్), మనోహర (గంగరాజుపోడు యూపీ స్కూల్), నాగేశ్వరగౌడ్ (బోయినపల్లె ఎంపీపీ స్కూల్), మల్లికాబేగం (మార్కెట్ ఉర్దూ హైస్కూల్), శ్రీనివాసులు (టేకులపాలెం స్కూల్, మదనపల్లె), రామక్రిష్ణ (వడ్డెపల్లె ఎంపీపీ స్కూల్), అజీమీర్‌ఖాను (నూలివీడు ఎంపీపీ ఉర్దూ స్కూల్), సయ్యద్ కమాల్‌బాష (బలిజపల్లె ఎంపీపీ స్కూల్), శ్రీనివాసులు (గౌరివారిపల్లె ఎంపీపీ స్కూల్), శ్రీరాములు (మేదరపల్లె ఎంపీపీ స్కూల్), వెంకటరమణ (వివికంద్రీక, ఎంపీపీ స్కూల్), నీలకంఠయ్య (మేడికుర్తి ఎంపీపీ స్కూల్), నాగభూషణంరెడ్డి (సరస్వతిపల్లె ఎంపీపీ స్కూల్), వసుందరాదేవి (నీలకంఠరావుపేట హైస్కూల్), రాజా (రాయచోటి ప్రభుత్వ పాఠశాల), నాగరాజన్(రామసముద్రం ఏపీ ఎంఎస్), రమీజా (రామాపురం కేజీబీవీ), శివలక్ష్మి (గాలివీడు బాలుర హైస్కూల్) ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు.



ఉత్తమ గురువులను సన్మానిస్తున్న కలెక్టర్ శ్రీధర్, రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథరెడ్డి

సింగిల్ విండోతో విగ్రహాల ప్రతిష్ఠకు అనుమతి



గణేష్ ఉత్సవ్ 2024: ఆన్‌లైన్ పర్మిషన్ పోర్టల్ - ఆంధ్రప్రదేశ్ పోలీస్

గణేష్ ఉత్సవం - 2024కి సంబంధించిన అన్ని అనుమతుల కోసం సింగిల్ విండో సిస్టమ్

కలికిరి, సెప్టెంబరు 5: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడానికి పోలీసుస్టేషన్ల చుట్టూ తిరగకుండా నిర్వాహకులు ఎక్కడి నుంచైనా దీనికి సంబంధించిన వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోచ్చు. ఈ ఒక్క దరఖాస్తుతోనే ఐదు రకాల శాఖల నుంచి ఒకే దఫా అనుమతి లభిస్తుంది. రాష్ట్ర పోలీసు శాఖ కొత్త ఈ సింగిల్ విండో విధానాన్ని ఈ ఏడాది నుంచి అమల్లోకి తెచ్చింది. గతం వరకూ ఎక్కడైనా మండపాలు ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలు ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించుకోవాలంటే పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ శాఖ, కాలుష్య నియంత్రణ సంస్థ, స్థానిక పంచాయతీ/మున్సిపాలిటీల నుంచి వేర్వేరుగా అనుమతులు తీసుకోవలసి ఉండేది. దీనిని మార్చేసి ఆన్‌లైన్ విధానంలో రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ద్వారా అనుమతులను సులభంగా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. దీని కోసం 79950 95800 నెంబరుతో వాట్సాప్‌లో హాయ్ అనే సందేశం పంపితే వెంటనే పోర్టల్‌కు సంబంధించిన లింక్‌ను పొందొచ్చు. ఈ లింక్‌ను ఓపెన్ చేసి ప్రధాన నిర్వాహకుడి సెల్‌ఫోను నెంబరును అందజేస్తే ఆ నెంబరుకు ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీతో పరిశీలన పూర్తయిన అనంతరం దరఖాస్తు వస్తుంది. అందులో ఐదుగురు సహ నిర్వాహకుల పేర్లు, ఫోను నెంబర్లు తెలపాలి. ఏ తేదీన గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తారు, ఎక్కడ ప్రతిష్ఠిస్తారు, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, నిమజ్జనం తేదీ, నిమజ్జనం చేసే చోటు తదితర వివరాలను అందజేసి దరఖాస్తును సమర్పిస్తే దానిని అందుకున్నట్లు మెసేజ్ వస్తుంది. ఆ తరువాత మండపం ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలించేందుకు అధికారులు వచ్చే తేదీ, సమయాన్ని తెలియజేస్తారు. అధికారుల పరిశీలన తరువాత మీసేవా కేంద్రాల్లో అవసరమైన రుసుములు చెల్లించగానే నిరభ్యంతర పత్రం, దాంతో పాటు క్యూఆర్ కోడ్ వస్తుంది. దీనిని మండపం వద్ద అందరికీ కనపడే విధంగా ప్రదర్శించాల్సి ఉంటుంది. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ ఉత్సవ మండపానికి సంబంధించిన అన్ని వివరాలు ప్రదర్శితమవుతాయి. ఇక వాట్సాప్ నెంబరు వద్దనుకుంటే నేరుగా గణేష్‌ఉత్సవ్.నెట్ వెబ్‌సైటు ద్వారా నేరుగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

వరద బాధితులకు 'అన్నమాచార్య' రూ.5 లక్షల విరాళం

రాజంపేట, సెప్టెంబరు 5 !: విజయవాడ వరద బాధితులకు రాజంపేట అన్నమాచార్య యూనివర్శిటీ తరఫున రూ.5 లక్షల విరాళాన్ని యూనివర్శిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి ప్రభుత్వానికి పంపారు. ఇటువంటి విపత్తుల పరిస్థితుల్లో తమవంతు బాధ్యతగా ఈ మొత్తాన్ని పంపడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. దాతలందరూ స్పందించి తమ వంతు ఆర్థికసాయం చేయాలని కోరారు. ఈ 5 లక్షల మొత్తాన్ని ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.

మీ పిల్లలకైతే పురుగుల అన్నం పెడతారా!

- సిబ్బందిని ప్రశ్నించిన టీడీపీ నేత జయచంద్రారెడ్డి
- కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో తనిఖీలు

ములకలచెరువు, సెప్టెంబరు 5: మీ పిల్లలకైతే పురుగులు అన్నం పెడతారా.. మీ పిల్లలను ఇలాగే చూసుకుంటారా అని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ నేత దాసరిపల్లి జయచంద్రారెడ్డి కస్తూర్బాగాంధీ విద్యాలయం సిబ్బందిని ప్రశ్నించారు. ఆంధ్రజ్యోతిలో గురువారం 'అన్నంలో పురుగులు...విద్యార్థినులకు వాంతులు, విరేచనాలు' అన్న కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీనిపై స్పందించిన టీడీపీ నేత జయచంద్రారెడ్డి, తహసీల్దార్ ప్రదీప్‌కుమార్, ఎంపీడీవో పోలప్ప, ఎంఈవో వెంటకరమణతో కలిసి ములకలచెరువు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం సందర్శించారు. విద్యార్థినులు తాగుతున్న నీటితొట్టెను పరిశీలించారు. మరమ్మతులకు గురైన మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి తక్షణం మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి భోజనం, అల్పాహారంలో వస్తున్న పురుగులపై ఆరా తీశారు. విద్యార్థినులకు పురుగుల అన్నం పెడితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని హెచ్చరించారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని, ఏజెన్సీ నిర్వాహకులు నాసిరకం కూరగాయలు ఇస్తే తీసుకోవద్దని సూచించారు. నాణ్యమైన బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు.



పాడైపోయిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను పరిశీలిస్తున్న టీడీపీ నేత జయచంద్రారెడ్డి, అధికారులు

స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన సబ్‌కలెక్టర్

రాజంపేట, సెప్టెంబరు, 5: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో భాగంగా రాజంపేట మండలం బుడుగుంటపల్లె వద్ద ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్ పాయింట్‌ను రాజంపేట సబ్‌కలెక్టర్ నిధియాదేవి పరిశీలించారు. బుడుగుంటపల్లె ప్రాంతంలోని చెయ్యేటి నుంచి ఏర్పాటు చేస్తున్న ఇసుక స్టాక్ పాయింట్‌ను ఆమె పరిశీలించారు. మైనింగ్ అధికారులతో కలిసి ఈ ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించి రేపటి నుంచి ప్రభుత్వం మంజూరు చేసే ఉచిత ఇసుకకు బుకింగ్‌లు ప్రారంభిస్తున్నట్లు ఆమె వివరించారు. దీంతో చాలా రోజులుగా ఇసుకతో ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణదారులు, కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



బుడుగుంటపల్లె ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ నిధియాదేవి

ఉచిత ఇసుకకు సర్వం సిద్ధం

- లేబర్ చార్జీలు, రవాణా మినహా ఇసుక ఫ్రీ
- నేడు మంత్రి మండిపల్లితో ప్రారంభం
- మీడియా సమావేశంలో కలెక్టర్ శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), సెప్టెంబరు 5: రాజంపేట మండలం చెయ్యేరునది బుడుగుంటపల్లి దగ్గర మూడు రీచ్‌లు ఏర్పాటు చేసి ఉచిత ఇసుక ఇవ్వడానికి అన్ని రకాలుగా సిద్ధం చేసి ఉంచామని, శుక్రవారం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దీనిని ప్రారంభిస్తారని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. గురువారం కలెక్టర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రీచ్ నుంచి స్టాక్‌పాయింట్‌కు పది ట్రాక్టర్లు, వందమంది మనుషుల ద్వారా 10 వేల టన్నులు ఇసుకను సేకరించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరికి ఇసుక కావాలన్నా నేరుగా బుడుగుంటపల్లెకు రాకుండా రాయచోటి, మదనపల్లి, రాజంపేటలలో బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. బుకింగ్‌తో పాటు వారు తీసుకొచ్చే వాహనాలను రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ప్రజలకు రశీదు ఇస్తారన్నారు. ఇసుక రీచ్ దగ్గరకు పోయిన ప్రజలు చెక్‌పోస్టు దగ్గర వాహనాలు ఆపి అక్కడ ఉన్న సచివాలయంలో ఆన్‌లైన్ ద్వారా పేమెంట్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. బుకింగ్ రసీదు, ఆన్‌లైన్ ద్వారా పేమెంట్ బిల్లు ఉంటేనే చెక్‌పోస్టు దగ్గర ఉన్న పోలీసులు ఇసుక రీచ్ దగ్గరికి వాహనాలను అనుమతిస్తారని తెలిపారు. ఇసుక రీచ్ దగ్గర నుంచి స్టాక్‌పాయింట్ వద్దకు ఇసుకను చేర్చడానికి లేబర్ చార్జీలు, జీఎస్టీ, రవాణా, లోడింగ్, డిస్ట్రిక్ మినరల్ ఫండ్ చార్జీలతో కలిపి టన్నుకు రూ.328 చొప్పున ఎన్ని టన్నులు తీసుకెళతారో అంత డబ్బు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక ట్రాక్టర్‌కు నాలుగున్నర టన్నులు ఇసుక లోడు చేస్తారని, ఆ వాహనానికి 10 కిలోమీటర్లకు రూ.750, 20 కిలోమీటర్లు అయితే రూ.1400 రేటు నిర్ణయించినట్లు తెలిపారు. ఆరు టైర్ల లారీకి 10 టన్నుల ఇసుక పడుతుంది కాబట్టి 10 కిలోమీటర్లకు రూ.1500, 20 కిలోమీటర్లు అయితే రూ.2100 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలోనే మన జిల్లాలో చాలా తక్కువ రేట్లు పెట్టినట్లు తెలిపారు. రీచ్ దగ్గర దాదాపు 5 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

చెరువు కబ్జా

- చెరువులోనే నిర్మాణాలు
- అధికారులకు గ్రామస్థుల ఫిర్యాదు



వావిల చెరువులో జేసీబీతో కంపచెట్లు తొలగించి చదును చేస్తున్న దృశ్యం

వాల్మీకిపురం, సెప్టెంబరు 5: కొందరు అక్రమార్కులు ఏకంగా చెరువునే కబ్జా చేశారు. చెరువు తూములను పూడ్చి వేసి ఏకంగా అక్కడ నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని, కొందరు అధికారులు అక్రమార్కులకు ఈ చెరువులో పట్టాలు ఇచ్చారన్న ఆరోపణలు వస్తున్నాయి. వివరాలిలా ఉన్నాయి. వాల్మీకిపురం మండలంలోని ఓబులంపల్లె గ్రామ సమీపాన సర్వేనెంబరు 790/2లో సుమారు పదెకరాలకు పైగా వావిలచెరువు విస్తరించి ఉంది. ఈ చెరువు ప్రాంతంలోని భూములకు మంచి ధరలు ఉండడంతో ఇదే అదునుగా చేసుకున్న కొంతమంది వ్యక్తులు చెరువును సుమారు 70 శాతం ఆక్రమించారని గ్రామస్థులు చెబుతున్నారు. నాలుగు రోజుల క్రితం చెరువు ఆక్రమణలపై ఆ ప్రాంతం చెరువు ద్వారా లబ్ధి పొందే ఓబులంపల్లె, నల్లంవాండ్లపల్లె, గంగాదొడ్డి గ్రామస్తులు, రైతులు, ప్రజలు తహసీల్దార్ పామిలేటికి ఫిర్యాదు కూడా చేశారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో గురువారం చెరువును పరిశీలించగా అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయి. చెరువు ప్రాంతంలో జేసీబీని పెట్టి కంపచెట్లు తొలగించి భూమి చదును కూడా చేస్తున్నారు. ఈ విషయమై గ్రామస్థులు మాట్లాడుతూ కొద్దిరోజులుగా జేసీబీలు, టిప్పర్లతో మట్టిని తెచ్చి చెరువు ప్రాంతాన్ని కనుమరుగు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెరువు ఆక్రమణలకు గురి కావడంతో వర్షపునీటి నిల్వ లేకుండా పోవడమే కాక ఆ ప్రాంతంలో ఉండేబోరు బావులు కూడా ఎండిపోతున్నాయని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొంతమంది అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చెరువులో కొందరికి పట్టాలు ఇచ్చారని చెబుతున్నారు. చెరువు ఆక్రమణలపై కలెక్టర్, మదపల్లె సబ్‌కలెక్టర్‌లకు ఫిర్యాదు చేశామని తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే వావిలచెరువును పరిశీలించి ఆక్రమణలను తొలగించి భూగర్భ జలాలు ఇంకిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం..

వావిలచెరువు ప్రాంతం ఆక్రమణలకు గురైనట్లు ఓబులంపల్లె, గంగాదొడ్డి, నల్లంవాండ్లపల్లె గ్రామాల రైతులు, గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. చెరువు ప్రాంతంలో ఆక్రమణలకు పాల్పడినట్లు పరిశీలనలో తేలితే ఎంతటి వారైనా ఉపేక్షించం. వారిపై తప్పక చర్యలు తీసుకుంటాం.

- పామిలేటి, తహసీల్దార్, వాల్మీకిపురం మండలం





వాల్మీకిపురం మండలం ఓబులంపల్లె సమీపంలోని వావిలచెరువులో అక్రమ కట్టడాలు

సర్పంచ్, ఉపసర్పంచ్ చెక్ పవర్ రద్దు

- ముగ్గురు అధికారులపై శాఖాపరమైన చర్యలు
- ఉన్నతాధికారులకు సిఫారసు
- నిధుల దుర్వినియోగం ఆరోపణల పర్యవసానం

పీలేరు, సెప్టెంబరు 5: పీలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేసినట్లు పీలేరు పంచాయతీ ఈవో గురుమోహన్ తెలిపారు. ఈ మేరకు గురువారం తమ కార్యాలయానికి జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి సమాచారం వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుత సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా, గతంలో ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా పనిచేసిన ఉపసర్పంచ్ జీనత్ షఫీలకు ఉన్న చెక్‌పవర్‌ను రద్దు చేయడమే కాకుండా పరిపాలనా సౌలభ్యం కోసం తనకు, పీలేరు ఎంపీడీవోకు చెక్‌పవర్‌ను ఇచ్చినట్లు జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) ధనలక్ష్మి నుంచి తనకు అందిన ఉత్తర్వుల్లో ఉన్నట్లు ఆయన వివరించారు. నిధుల దుర్వినియోగం అభియోగాలకు సంబంధించి గతంలో ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసులకు సర్పంచుల నుంచి సంతృప్తికర సమాధానం రాకపోవడంతో జిల్లా ఉన్నతాధికారులు చెక్ పవర్ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

సర్పంచులు, అధికారులకు గతంలో నోటీసులు

పీలేరు గ్రామ పంచాయతీలో 2021-23 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు జరిగిన నిధుల వినియోగంపై అధికారులు విచారణ జరిపారు. ప్రస్తుత పంచాయతీ పాలకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి పంచాయతీ నిధులలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయన్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు జిల్లా ఉన్నతాధికారులు పంచాయతీలో విచారణకు ఆదేశించారు. మదనపల్లె డీఎల్‌పీవో నాగరాజు నేతృత్వంలో ఐదుగురు సభ్యుల బృందం ఈ ఏడాది జూన్ 5వ తేదీ నుంచి 20 రోజులపాటు రికార్డులు పరిశీలించి తమ విచారణ సారాంశాన్ని నివేదిక రూపంలో జిల్లా ఉన్నతాధికారులకు అందజేశారు. వారి విచారణలో రూ.1.40 కోట్ల మేర నిధులు దుర్వినియోగం అయినట్లు నిర్ధారించారు. దీంతో జిల్లా ఉన్నతాధికారులు ఆ కాలంలో సర్పంచులుగా పనిచేసిన హబీబ్‌బాషా, జీనత్ షఫీ, ఈవోలుగా పనిచేసిన జేఎల్‌ఆర్‌వీ ప్రసాద్ (ప్రస్తుతం చిత్తూరు జిల్లా సదుం మండల ఈవోపీఆర్‌ఆర్‌డీ), కేఆర్ ప్రసాద్ (ప్రస్తుతం వాల్మీకిపురం గ్రామ పంచాయతీలో జూనియర్ అసిస్టెంటు), ఎస్‌ఏ గఫూర్ (ప్రస్తుతం కేవీపల్లె మండలం ఈవోపీఆర్‌డీ) నిధుల వినియోగానికి సంబంధించిన సరైన రికార్డులతో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, వివరణ ఇవ్వకపోతే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆగస్టు 1వ తేదీ నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ అయిన తరువాత పీలేరు పంచాయతీలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. సెలవులో ఉన్న సర్పంచ్ హబీబ్ బాషా హడావిడిగా విధుల్లో చేరగా ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా ఉన్న జీనత్ షఫీ ఉపసర్పంచుగా మిగిలిపోయారు. సర్పంచుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత హబీబ్‌బాషా పలుమార్లు విలేఖరులతో మాట్లాడుతూ తాము ఎటువంటి నిధుల దుర్వినియోగానికి పాల్పడలేదని, తాము ఖర్చు పెట్టిన ప్రతి పైసాకు లెక్కలు చెప్పగలమని ధీమా వ్యక్తం చేశారు. అయితే ఉన్నతాధికారులు జారీ చేసిన నోటీసులకు సర్పంచులిద్దరూ ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేకపోవడంతో వారి చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు డీపీవో నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు గురువారం పీలేరు పంచాయతీ కార్యాలయానికి సమాచారం అందించారు.

అధికారులపై చర్యలకు నివేదిక

సర్పంచులకు చెక్ పవర్ రద్దు చేసిన జిల్లా ఉన్నతాధికారులు అధికారులపై చర్యలు తీసుకునేందుకు అనువుగా రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదిక అందజేసినట్లు డీపీవో ధనలక్ష్మి తెలిపారు. ఈవోలుగా పనిచేసిన వరప్రసాద్, ఎస్.ఎ.గఫూర్ ప్రస్తుతం ఈవోపీఆర్‌ఆర్‌డీలుగా పనిచేస్తున్నందున వారిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కు నివేదిక అందజేసినట్లు తెలిపారు. మరో అధికారి కేఆర్ ప్రసాద్ (ప్రస్తుతం వాల్మీకిపురం గ్రామ పంచాయతీలో జూనియర్ అసిస్టెంటు)పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు బుధవారమే నివేదిక అందజేసినట్లు ఆమె తెలిపారు. కేఆర్ ప్రసాద్‌పై రెండు, మూడు రోజుల్లో చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు.



పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయం

ఎవరి హయాంలో ఎంతెంత..

- అధికారులు వెల్లడించిన మేరకు సర్పంచు హబీబ్‌బాషా, కార్యదర్శులు జేఎల్‌ఆర్‌వీ ప్రసాద్, కేఆర్ ప్రసాద్‌ల హయాంలో రూ.80,74,184 దుర్వినియోగం అయినట్లు విచారణలో తేలింది.
- సర్పంచు జీనత్ షఫీ, కార్యదర్శులు కేఆర్ ప్రసాద్, ఎస్‌ఏ గఫూర్‌ల హయాంలో రూ.59,69,530 దుర్వినియోగం అయినట్లు విచారణలో తేలింది.

విద్యార్థులకు ఊతమిచ్చేలా.. ఫిలాటలీ స్కాలర్‌షిప్

- తపాలా బిల్లల సేకరణ అభిరుచిని ప్రోత్సహించడమే లక్ష్యం
- ఫిలాటలీ క్విజ్‌లో ఎంపికైన వారికి స్కాలర్‌షిప్
- నోటిఫికేషన్ విడుదల చేసిన తపాలాశాఖ
- ఈనెల 16 వరకు దరఖాస్తులకు గడువు

కడప (మారుతీనగర్), సెప్టెంబర్ 5: తోకలేని పిట్ట తొంభై ఆమడ చేరిందనే సామెతలా తపాలాశాఖ ద్వారా ప్రజలు రాసిన ఒక కార్డు ముక్క నాడు దేశంతో పాటు విదేశాలకు సైతం చేరిన సంగతి తెలిసిందే. కాల గమనంలో వచ్చిన, వస్తున్న మార్పులకు అనుగుణంగా తపాలాశాఖ కూడా తన పరిధిని మార్పుచేసుకుంటూ బ్యాంకులకు ధీటుగా ప్రజలకు, ఖాతాదారులకు సేవలందిస్తుంది. ఈ క్రమంలో విద్యలో రాణిస్తున్న పాఠశాల స్థాయి విద్యార్థులకు ఊతమిచ్చేలా కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి దీన్ దయాళ్ స్పర్శ యోజన ఫిలాటలీ స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రవేశపెట్టింది. స్టాంపుల సేకరణ అభిరుచి పిల్లలకు విద్యాపరంగా చాలా ప్రయోజనాలు కలిగిస్తుంది. ప్రధానంగా స్టాంపు జారీ చేసిన కాలం, జారీకావడానికి గల ఇతివృత్తం నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల గురించి బోధిస్తుంది. ఏదిఏమైనా స్టాంపుల సేకరణ అభిరుచి స్వారూప్య ఆసక్తులతో పాటు పిల్లల మధ్య కొత్త స్నేహాలకు దారితీస్తుంది. సమాచారాన్ని సేకరించే ప్రక్రియలో పిల్లల మెదడు మరింత చురుగ్గా పని చేసి.. వారిలో జ్ఞాపకశక్తి మెరుగుపడగలదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా తపాలా బిల్లల సేకరణ అభిరుచిని విద్యార్థుల్లో కల్పించడమే ఏకైక లక్ష్యంగా తపాలాశాఖ ద్వారా ఫిలాటలీ పథకాన్ని ప్రవేశపెట్టింది.



కడప ప్రధాన తపాలా కార్యాలయం

విద్యలో రాణిస్తూనే...

ప్రతి యేటా విద్యలో మంచి ప్రతిభ కనబరస్తూనే స్టాంపుల సేకరణ (ఫిలాటలీ)ను అభిరుచిగా కొనసాగించే జిల్లాకు చెందిన 6, 7, 8, 9, తరగుతుల విద్యార్థులకు సర్కిల్ స్థాయిలో ఫిలాటలీ ప్రాజెక్ట్, ఫిలాటలీ క్విజ్ పరీక్ష చేపట్టనున్నారు. పరీక్ష ఆధారంగా స్కాలర్‌షిప్‌లను తపాలాశాఖ అందజేస్తుంది. కాగా క్విజ్‌కు (పరీక్ష) దరఖాస్తు చేసుకునే విద్యార్థి 6,7,8,9, తరగతులను గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతూ వుండాల్సి వుంది. విద్యార్థి చదివే పాఠశాలలో ఫిలాటలీ క్లబ్ ఏర్పాటై వుండాలి. అందులో ఆయా విద్యార్థినీ, విద్యార్థులు సభ్యులుగా వుండాల్సి వుంది. ఒకవేళ వారి పాఠశాలలో ఫిలాటలీ క్లబ్ లేకపోతే విద్యార్థులు వారి వ్యక్తిగత ఫిలాటలీ డిపాజిట్ కాతా కలిగి వుండాలి. ఇదిలా వుండగా 2023-24 విద్యా సంవత్సరానికి పాఠశాలలో జరిగిన చివరి పరీక్షలో కనీసం 60శాతం మార్కులు, లేదా తత్సమాన గ్రేడ్ పాయింట్స్‌ను విద్యార్థులు సాధించాల్సి వుంది. ఇందుకనుగుణంగా పాఠశాలల నుంచి సంబంధిత ప్రోగ్రెస్ రిపోర్ట్, మార్కుల జాబితా, సర్టిఫికెట్ కాపీలు దరఖాస్తుతో పాటు జతచేయాల్సివుంది. ఇందులో ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులకు 5శాతం సడలింపు కలదు.

ఎంపిక ప్రక్రియ ఇలా...

ఎంపిక ప్రక్రియ రెండు అంచెలుగా జరుగనుంది. ఫిలాటలీ రాతపూర్వక క్విజ్ ఈనెల 30న కడప ప్రధాన తపాలా కార్యాలయంలో జరుగనుంది. క్విజ్‌లో ఎంపికైన విద్యార్థులు రాత పరీక్ష ఫలితాల ప్రకటన తర్వాత 15 రోజుల్లో తుది ఎంపిక కోసం ఫిలాటలీ ప్రాజెక్ట్‌ను సమర్పించాల్సి వుంటుంది. ఫిలాటలీ రాత పూర్వక క్విజ్‌లో మొత్తం 50 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో కరెంట్ అఫైర్స్ (5), హిస్టరీ (5), సైన్స్ (5), స్పోర్ట్స్, కల్చరల్, పర్సనాలిటీస్ (5), జియోగ్రఫీ (5) లోకల్‌ఫిలాటలీ (10), నేషనల్ ఫిలాటలీ (15) మార్కులుంటాయి. ఫిలాటలీ ప్రాజెక్ట్‌లో ప్రాజెక్ట్‌కు 4 నుంచి 5 పేజీలు మించరారు. ప్రాజెక్ట్‌లో 16 స్టాంప్స్‌తో పాటు 500 పదాలకు మించకుండా చేయాల్సి వుంది.

స్కాలర్‌షిప్ తీరు ఇలా...

ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు నెలకు రూ.500 చొప్పున సంవత్సరానికి రూ.6,000 అందజేయనున్నారు. గెలుపొందిన నగదును విద్యార్థి, తాలూకు తల్లిదండ్రుల ఉమ్మడి (ఐపిపిబి-పోస్టల్) ఖాతాలో జమచేస్తారు. జిల్లాలోని ఔత్సాహిక విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ఈనెల 16లోగా తమ దరఖాస్తులను బోనఫైడ్ సర్టిఫికెట్‌తో పాటు దరఖాస్తు ఫారమ్‌ను స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిలాటలీ స్టాంపులు అతికించి పంపించాల్సి వుంది.

పంపాల్సిన చిరునామా

దరఖాస్తులు ది పోస్ట్‌మాస్టర్ జన్‌రల్, కర్నూలు రీజియన్, కర్నూలు-518002 అనే చిరునామాకు ఈనెల 16లోగా పంపాలి. కొరియర్ ద్వారా పంపిన దరఖాస్తులు అంగీకరించబడవు.

సద్వినియోగం చేసుకోవాలి



తపాలాశాఖ ద్వారా అందివచ్చిన అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. ఫిలాటలీ స్కాలర్‌షిప్ పథకానికి ఎంపికై లబ్ధిపొందాలని కడప పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ జి.రాజేష్ ఆకాంక్షించారు.

19.5 టీయంసీలకు చేరిన గండికోట నీటిమట్టం

కొండాపురం, సెప్టెంబరు 5: గండికోట ప్రాజెక్టులో నీటిమట్టం గురువారం 19.5 టీయంసీలకు చేరినట్లు డీఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. సీబీఆర్‌కు 1500 క్యూసెక్కులు, పెడిపాలెం రిజర్వాయిర్‌కు 800 క్యూసెక్కులు, వామికొండ, సర్వరాయసాగర్‌కు 600 క్యూసెక్కుల చొప్పున గండికోట ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గండికోట ప్రాజెక్టులోకి జీఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా 10 వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉన్నట్లు తెలిపారు. కాగా, ప్రస్తుతం మైలవరం జలాశయానికి నీటిని నిలుపుదల చేసినట్లు డీఈ తెలిపారు.

పెన్నానదికి కొనసాగుతున్న నీటి విడుదల



మైలవరం నుంచి పెన్నానదికి నీరు వదిలిన దృశ్యం

మైలవరం, సెప్టెంబరు 5: మైలవరం జలాశయం నుంచి పెన్నానదికి నీటి విడుదల కొనసాగుతుంది. రోజుకు పెన్నాకు 500 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేస్తున్నట్లు జలాశయ డీఈఈ నంసింహామూర్తి గురువారం తెలిపారు. ఉత్తర కాలువకు 50 క్యూసెక్కులు, దక్షిణ కాలువకు 80 క్యూసెక్కుల నీటిని వదులుతుండగా గండికోట జలాశయం నుంచి ఇన్‌ఫ్లో లేదన్నారు. మైలవరం జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 6.500 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 5.400 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. గండికోట నుంచి ఇన్‌ఫ్లో పెరిగితే పెన్నాకు వదులుతామని.. పెన్నా పరివాహక ప్రాంతప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఈఈ తెలిపారు.

గండికి శ్రావణమాసోత్సవాల ద్వారా ఆదాయం రూ.1.60 కోట్లు

చక్రాయపేట, సెప్టెంబరు 5: గండి క్షేత్రంలో శ్రావణమాస మహోత్సవాల సందర్భంగా రూ.1,59,90,540 ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. సేవ టికెట్ల ద్వారా రూ.37,96,196, లడ్డు ప్రసాదాల ద్వారా రూ.52,04,850, పులిహోర ప్రసాదం రూ.4,08,610, ప్రసాదం కవర్లు రూ.27,090, రూముల బాడుగలు రూ.1,86,300, షాపింగ్ కాంప్లెక్స్ బాడుగలు రూ.3,29,200, తాత్కాలిక షాపులు రూ.1,70,515, వివాహ కట్టడి రూ.30వేలు, తాత్కాలిక, శాశ్వత హుండీలు రూ.45,41,825, అన్నదానం విరాళం రూ.12,95,920, మనీ ఆర్డర్ రూ.34 వచ్చిందన్నారు. 05.08.2024 నుంచి 03.09.2024 వరకు శ్రావణ మాసోత్సవాల ద్వారా ఈ ఆదాయం వచ్చిందని తెలిపారు.

ఇసుకరీచ్‌ల తనిఖీ



ఏటూరు ఇసుకరీచ్‌ను పరిశీలిస్తున్న మైనింగ్ అధికారులు

కొండాపురం, సెప్టెంబరు 5:మండలంలోని ఏటూరు, పి.అనంతపురం, కె.వెంకటాపురం ఇసుకరీచ్‌లు, స్టాక్‌పాయింట్లను జిల్లా మైనింగ్ అధికారులు గురువారం సాయింత్రం తనిఖీ చేశారు. రీచ్‌ల వద్ద ఇసుక స్టాక్ వివరాలను ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రవాణా తదితర వివరలను ఎంపీడీవో వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు స్థానిక అధికారులకు పలు సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రామచంద్ర, ఎంపీడీవో నాగప్రసాద్, మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



ముద్దనూరు సెప్టెంబరు 5: మండల పరిధి యామవరం గ్రామ సమీపంలోని పొలంలో కుందేళ్ల వేటగాడు బాల మల్లయ్య(38) విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. వివరాలిలా... మండల పరిధి పెనికెలపాడు గ్రామానికి చెందిన బాలమల్లయ్య కుందేళ్లను వేటాడేందుకు బుధవారం రాత్రి యామవరం గ్రామ సమీపంలోని పొలాల వద్దకు వెళ్లాడు. మధ్యలో దాహం వేయడంతో తాగునీటి కోసం యామవరం గ్రామానికి చెందిన నాగయ్య పొలం వద్దకు వెళ్లాడు. పొలంలోని వ్యవసాయ బోరు వద్ద నున్న స్టార్టర్‌ను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

5 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

వీరబల్లి, సెప్టెంబరు 5: మండల పరిధిలోని సానిపాయి సెక్షన్ వీరబల్లి బీట్‌లోని క్వారీ పాయింట్ వద్ద ఐదు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసున్నట్లు సానిపాయి ఎఫ్ఎస్‌వో రజిని తెలిపారు. తమకు అందిన రహస్య సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి.. కారులో దుంగలను లోడ్ చేస్తుండగా స్వాధీనం చేసుకున్నామని.. ఇద్దరు వ్యక్తులు పారిపోయారన్నారు. వాహనాన్ని, దుంగలను రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరబల్లి ఎఫ్‌బీవో అనిల్‌కుమార్, సానిపాయి ఎఫ్‌బీవో హరి, దిన్నెల ఎఫ్‌బీవో సునీర్‌బాషా, బేస్ క్యాంపు స్ట్రైక్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత.. ఒకరు అరెస్టు

కడప (క్రైం), సెప్టెంబరు 5: కడప టు మాచుపల్లె రోడ్డులోని పుష్పగిరి స్కూలు క్రాస్ రోడ్డు వద్ద గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు చిన్నచౌకు ఇన్‌స్పెక్టర్ తేజ్‌మూర్తి, తెలిపారు. గురువారం ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో సబ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ సిబ్బందితో దాడి చేసి కడప శంకరాపురానికి చెందిన కాకి శివ అనే వ్యక్తిని అరెస్టు చేసి.. అతని వద్ద నుంచి ఒక కేజీ 500 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒరిస్సా రాష్ట్రం బరంపూర్ జిల్లా నుండి అక్రమంగా తీసుకువచ్చి కడపలో అమ్ముతున్నట్లు తెలిపారు.

చేపల వేటకు లైసెన్సులు తప్పనిసరి

బ్రహ్మంగారిమఠం, సెప్టెంబరు 5: తెలుగుగంగ రిజర్వాయరులో చేపల వేటకు వెళ్లాలంటే ఖచ్చితంగా లైసెన్సులు కలిగి ఉండాలని. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని బి.మఠం మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం సీజను కాబట్టి చేపలకు వెళ్లే ప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. చేపల వేటలో ప్రమాదవశాత్తు వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి రూ.10లక్షలు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. ఇతర జిల్లాల నుంచి ఎవరైనా బ్రహ్మంసాగర్‌లోకి వెళ్లి చేపలు పడుతున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి చర్యలు చేపడతాన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పర్యటన

- మెడికల్ క్యాంపులు
- బాధితులకు దుస్తులు, ఆహారం పంపిణీ

రాయచోటిటౌన్, సెప్టెంబరు 5: వరద బాధితులకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, శిబిరాలు ఏర్పాటు చేసి వృద్ధులు, గర్భిణులకు మూడు పూటల ఆహారం, అవసరమైన మందులు అందిస్తున్నామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండోరోజు గురువారం విజయవాడలోని తూర్పుకృష్ణలంక 17వ వార్డులో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డిలు పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ వైద్య శిబిరం ద్వారా అందుబాటులో ఉన్న 67 రకాల మందులు, ఒక డాక్టర్, ఇరువురు హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. 17వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల పట్ల అధికారులకు సూచనలు చేశారు. మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో బాధితులకు మంత్రి దుస్తులు పంపిణీ చేశారు. ఆ కాలనీలో ఉన్న కుటుంబాలు పూర్తి స్థాయిలో వరదకు ప్రభావితం అయ్యాయని వారందరికీ ప్రభుత్వ పరంగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం అందిస్తూ సహాయక చర్యలు క్షేత్రస్థాయిలో అందేలా చేస్తున్నామని అధికారులు తెలిపారు.



విజయవాడలోని తూర్పులంక 17వ వార్డులో వరద బాధితులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

సహాయక చర్యల్లో మంత్రి బృందం: వరద బాధితులకు సహాయం అందించే విషయంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి (రాముడు టీమ్) టీమ్ సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొంటూ ఎక్కడికక్కడ ఆపదలో ఉన్న వారికి ఆహార పొట్లాలు అందిస్తున్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో అవసరమైన వారికి ఆహార పొట్లాలు పరిశుభ్రంగా ప్యాకింగ్ చేసి ఆకలితో ఉన్న వారికి త్వరితగతిన వాహనాల ద్వారా అందజేస్తున్నారు.

శాస్త్రోక్తంగా పవిత్రాల సమర్పణ



పవిత్రోత్సవాలను తీసుకొస్తున్న టీటీడీ అర్చకులు, సిబ్బంది

ఒంటిమిట్ట, సెప్టెంబరు 5: ఏకశిలానగరిలోని కోదండరామాలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం టీటీడీ ఆలయ అధికారుల ఆధ్వర్యంలో రఘురాముడికి ఉత్సవ నిర్వాహకులు వీణా మనోజ్‌కుమార్‌చార్యులు పవిత్రమాలలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. సీతారామలక్ష్మణమూర్తులను పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పుష్పమాలికలతో సుందరంగా అలంకరించారు. యాగశాలలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, ద్వారతోరణ, కుంభారాధన, అగ్నిప్రతిష్ఠ, పవిత్ర దేవతాహోమం, పంచసూక్త పరివార హరణం, పవిత్ర సమర్పణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు రామయ్యను దర్శించుకున్నారు. తిరిగి శుక్రవారం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, పవిత్ర వితరణతో పవిత్రోత్సవాలు ముగుస్తాయి. అదేరోజు సాయంత్రం 5గంటల నుంచి స్వామివారి ప్రాకారోత్సవం ఉంటుంది.

డిగ్రీ విద్యార్థులకు పాఠ్యాంశంగా 'ఆకుపచ్చముగ్గు'



రచయిత వేంపల్లె షరీఫ్

వేంపల్లె, సెప్టెంబరు 5: డిగ్రీ విద్యార్థులకు పాఠ్యాంశంగా కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత వేంపల్లె షరీఫ్ రాసిన 'ఆకుపచ్చ ముగ్గు' కథను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈమేరకు గురువారం కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఏడాది నుంచి సామాజిక శాస్త్రాలు చదువుతున్న డిగ్రీ విద్యార్థుల్లో యునెస్కో ప్రతిపాదించిన శాంతి మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేకంగా ఒక పేపర్‌ను 50మార్కుల కోసం ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా సమాజంలో శాంతి సామరస్యాలు పెంపొందించేందుకు వీలుగా ఉన్న వేంపల్లె షరీఫ్ రాసిన కథ ఆకుపచ్చ ముగ్గును ఎంపిక చేశారు. ఇంటి ముందు ముగ్గులేసే ఒక ముస్లిం ఆడపిల్ల తర్వాత ఆ పని మానేసి అరచేతుల్లో గోరింటాకుతో ముగ్గు వేస్తుంటుంది. ఒక మతానికి మరో మతానికి అంతే తేడా, దీని కోసం ఎవరు బేషజాలకు పోవాల్సిన పని లేదని సూచించే ఈ కథను గొప్ప సామరస్య రచనగా పాఠ్యాంశ రూపకర్తలు పేర్కొనడం జరిగింది. రావిశాస్త్రి వంటి గొప్ప కథలతో పాటు తన కథను ఎంపిక చేసినందుకు రచయిత వేంపల్లె షరీఫ్ ఈ సందర్భంగా పాఠ్యాంశ రూపకర్తల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

సింహాద్రిపురం జడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఆర్డీఓ

సింహాద్రిపురం, సెప్టెంబరు 5: సింహాద్రిపురం జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం పులివెందుల ఆర్డీఓ వెంకటేశ్ పరిశీలించారు. ఈనెల 3వ తేదీ ఆంధ్రజ్యోతి దినపత్రికలో మరమ్మతులు చేయించండి... మహాప్రభో అనే వార్త ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన జిల్లా అధికారులు ఆర్డీఓను పాఠశాలను పరిశీలించాల్సిందిగా ఆదేశించినట్లు తెలిసింది. ఈమేరకు ఆర్డీఓ పాఠశాల దుస్థితిని పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరమ్మను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవన నిర్మాణాలకు మరమ్మత్తులు చేయించాలా.. నూతన భవనంలోకి మార్పు చేయించాలా అని ఉపాధ్యాయులను అడిగారు. దీంతో ఉపాధ్యాయులు నూతన భవనంలోకి పాఠశాలను మార్చాలని ఆర్డీఓకు తెలిపారు. దీంతో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని ఆర్డీవో పరిశీలించారు. వెంటనే భవన నిర్మాణానికి సంబందించిన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి.. చిన్నపాటి పనులను పూర్తి చేసి, 15 రోజుల్లో పాఠశాల భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. 20 రోజులలో నూతన భవనంలోకి చేరేలా చూస్తానని ఆర్డీఓ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తహసీల్దార్ గుర్రప్ప, ఆర్ఐ సుజిత్, వీఆర్వో పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సింహాద్రిపురంలో ప్రధానోపాధ్యాయురాలితో పాఠశాల వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీఓ వెంకటేశ్

పనులు చేయకుండా బిల్లులు.. నిధుల దుర్వినియోగం

- కలెక్టర్ ఆదేశాల మేరకు సీఈవో విచారణ

సుండుపల్లి, సెప్టెంబరు 5: పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేశారని.. నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్‌కు, జిల్లా కలెక్టర్‌కు సుండుపల్లి మండలానికి చెందిన ప్రజా సంఘాల నాయకులు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ చామకూరి శ్రీధర్ విచారణకు అదేశించారు. ఈ మేరకు విచారణ అధికారిగా వచ్చిన అన్నమయ్య జిల్లా సీఈఓ జీవీ రమణారెడ్డి గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహిస్తుండగా కొంతమంది ప్రజా సంఘాల నాయకులు, జనసేన నాయకులు గత ఐదేళ్లుగా వైసీపీ నాయకులు, అధికారులు కలసి లక్షల్లో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సీసీ రోడ్లు, మట్టి రోడ్లు వేయకుండానే నిదులు డ్రా చేశారని తెలిపారు. అంతే కాకుండా బోర్లు వేయకుండా, పైపు లైన్ ఏర్పాటు చేయకుండా చేసినట్లు బిల్లులు చేసుకున్నారని, మూడు, నాలుగు గ్రామాల్లో పెద్ద మొత్తంలో పనులు చేయకుండానే బిల్లులు చే శారని జనసేన నాయకులు ఆరోపించారు. ఈమేరకు బిల్లులు పెట్టిన యం.బుక్కులు, ఇతర రికార్డులను విచారణ అధికారులు పరిశీలించారు. అనంతరం పూర్తి నివేదికను జిల్లా కలెక్టరుకు అందజేస్తామన్నారు. ఎంపీడీఓ రామచంద్ర, సూపరింటెండెంట్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాల మహనాడు రాష్ట్ర నాయకులు బండి ఈశ్వర్, ఏఐవైఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, జనసేన నాయకురాలు సుగుణమ్మ, రామా శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడారు. నిధులు దుర్వినియోగం అయ్యాయని, కూట మి ప్రభుత్వం విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. మండల అభివృద్ధి కోసం వినియోగించాల్సిన లక్షలాది రూపాయలు పక్కదారి పట్టడం బాధాకరమన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో విచారణ నిర్వహిస్తున్న సీఈఓ జి.వి రమణారెడ్డి

8 ఏళ్ల తరువాత.. ఎర్రచెరువులో జలకళ

- ఎమ్మెల్యే పుట్టా చొరవ...శాశ్వత జీఓతో నిండుతున్న చెరువులు

మైదుకూరు రూరల్, సెప్టెంబరు 5: మైదుకూరు నియోజకవర్గంలో ఎస్ఆర్-1 నుంచి చెరువులను నింపేందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ 2015లో శాశ్వత జీవోను తీసుకొచ్చారు. జీవో పుణ్యమా అని ఎనిమిది ఏళ్ల తరువాత గురువారం ఎర్రచెరువులో నీరు చేరి అలుగుపారుతోంది. ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో నీటి సమస్య వస్తుందని.. అప్రమత్తమైన ఎమ్మెల్యే ఎస్ఆర్-1 నుంచి కాల్వగట్ల వెంబడి అధికారులను పరిగెత్తించి పనిచేయించారు. కాలువల్లోని కంప,చెత్త చెదరాలు లేకుండా చేసి. ఎక్కడ నీరు వృధా కాకుండా చెరువులకు నీటిని అందించారు. మొదట ఎర్రచెరువు నింపారు. శాశ్వత జీవో ద్వారా చెరువులకు నీటిని నింపడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



బాధితుడికి రూ.4 లక్షల సీఎంఆర్ఎఫ్



ఎల్వోసీ పత్రాన్ని లబ్ధిదారుడి తండ్రికి అందజేస్తున్న మంత్రి

రాయచోటిటౌన్, సెప్టెంబరు 5: రాయచోటి మున్సిపాలిటీలోని కొత్తపల్లికి చెందిన షేక్. మహమ్మద్ తాహీర్‌కు రూ.4 లక్షల సీఎం సహాయ నిధి అందింది. బాధితుడు అనారోగ్యం పాలై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో తమ దీన స్థితిని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన చొరవతో సీఎంఆర్ఎఫ్ మంజూరైంది. ఇందుకు సంబంధించిన ఎల్వోసీ మంజూరు పత్రాన్ని గురువారం స్వయంగా మంత్రి విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బాధితుడి తండ్రికి అందజేశారు. కాగా తన కుమారుడు వైద్యసేవలకు ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేసిన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రకృతి వ్యవసాయ రైతులకు కిట్లు పంపిణీ

చిన్నమండెం, సెప్టెంబరు 5: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉన్న ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఎస్టూఎస్ కిట్లను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గురువారం పంపిణీ చేశారు. వరిపంటలో కాండం తొలిచే పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు, అందులోని (ఎల్లో స్టెమ్బోరర్) ల్యూర్ అందించారు. గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు, పెరటి తోటలు వేసుకునే ఉత్సాహవంతమైన మహిళా సంఘ సభ్యులకు 17 రకాల కూరగాయ విత్తనాల కిట్లను రైతులకు తక్కువ ధరలో ఆయా గ్రామ సంఘాల ఐసీఆర్‌పీల ద్వారా పంపిణీ చేయాలని మండల టీమ్ లీడ్ చందు సూచించారు. పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను మార్కెట్ రేటు కన్నా ఐదు నుంచి పది శాతం ఎక్కువ ధరకు ఎగుమతులు చేయవచ్చని, ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పాయింట్ పర్సన్ సుబ్రమణ్యం ఆచారి, మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ పద్మావతి, మహిళా సంఘం సభ్యులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

[illegible] ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్, రాజంపేట
I.A. No. 379/2015 in O.S. No. 61/2002
1) మాసపల్లి వెంకటరత్నమ్మ భర్త సుబ్బనరసింహులు, 2) మాసపల్లి భావన తండ్రి సుబ్బ నర్సింహులు, 3) మాసపల్లి వినయ్ తండ్రి సుబ్బనర్సింహులు, [illegible], రాజంపేట టౌన్ మరియు మండలం, అన్నమయ్యజిల్లా - పిటిషనర్
V/s
మాసపల్లి ఆశ తండ్రి సుబ్రహ్మణ్యం, డి.నెం. 7-172-3, వసంతనగర్, రైల్వేకోడూరు టౌన్ & మండలం, అన్నమయ్యజిల్లా - రెస్పాండెంట్ నెం.4
పై తెలిపిన పిటిషనరు రెస్పాండెంట్ అయిన నీపై ఫైనల్ డిగ్రీ పాస్ చేయవలసిందిగా పై కోర్టులో పై పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. మీకు ఎలాంటి అక్షేపణలున్న ఎడల స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని పై కోర్టులో 19-09-2024 తేదీన ఉదయం 10.30కు హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్
జి. సురేంద్ర అడ్వకేట్, రాజంపేట

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd. Kadapa-I branch issues the following notice to the general public. My client intend to grant loan to **sri Meeniga Suresh Babu** S/o M.Subbarayudu, resident at D.no: 6/3, Boya Street, Diguvapeta, Sidhout Town and Mandal YSR Kadapa dt. by mortgage. As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the ragard. **SCHEDULE OF THE PROPERTY** : Kadapa Dt. Sidhout Sub-District, Sidhout Mandal, Sidhout Grama Panchayat, Ward No. 2, Sarvarkhanpeta St., Khaleel Nagar an extent of Ac. 0.05 cents and 034 square links in Plot No.3 located in Sy.No. 58 of Sidhout Village fields. **BOUNDARIES**: EAST: Panchayat Road, WEST: Site in Plot No. 5 of Shaik Mahaboob Shareef, NORTH: Site in Plot No.4 of Pullagura Ravi Kumar, SOUTH: 1 feet width site of S. Mahaboob Shareef and basement in Plot No.1 of Shaik Mahaboob Shareef

Yours faithfully
SHIAK KHAJA MOHIDDIN
M.A. M.Phil. BL., Advocate & Notary

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd. Kadapa-I branch issues the following notice to the general public. My client intend to grant loan to **Smt. Meeniga Bhagya Lakshmi** W/o M.Suresh Babu, resident at D.no: 6/3, Boya Street, Diguvapeta, Sidhout Town and Mandal YSR Kadapa dt. by mortgage. As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the ragard. **SCHEDULE OF THE PROPERTY** : Kadapa Dt. Sidhout Sub-District, Sidhout Mandal, Sidhout Grama Panchayat, Ward No. 2, Sarvarkhanpeta Street, Khaleel Nagar an extent of Ac. 0.01 cents and 724 square links or 83.46 square yards located in Sy.No. 124/1 of Sidhout village fields in that houses old D.No. 6/3 New D.Nos. 5/159 and 5/160 **BOUNDARIES** : EAST : Panchayat Road, WEST: Rastha, NORTH: House of M.Veeramma, SOUTH: House Door No. 5/157 of M. Manemma

Yours faithfully
SHIAK KHAJA MOHIDDIN
M.A. M.Phil. BL., Advocate & Notary

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **1) Bukke Anand Naik** S/o **Bukke Tirupal Naik, 2) Bukke Parvathi W/o Bukke Anand Naik,** R/o Settivaripalli village, Post, Gaaliveedu Mandal, Annamayya District under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within seven days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after seven days will not binding upon my client's company for the below schedule property. **SCHEDULE OF PROPERTY**:- Annamayya Dist. erstwhile YSR Kadapa District, Lakkireddypalli sub. Reg. Dist. Galiveedu Mandal at Galiveedu Village Polam in **Sy. No. 918/1** vacant site an extent of **60 Square Yards** out of Ac. 4-88 cents **Bounded by:** East – House sold by Derangula Ramanaiah, West - Site of Bukke Anand Naik, North - Rasta, South - Site of Others **Measuring :** East - West (Length) = 7 1/2 cubits/ 11 1/4 feets, North - South (Width) = 32 cubits / 48 feets. (Property covered under registered sale deed No. 4529/2023 (S.R.O. Lakkireddypalli)

C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **Shaik Khadirunnisa W/o Shaik Chan Basha** R/o 21/54-1, Kothapalli, Rayachoty Town, Post, Mandal, Annamayya District under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within seven days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after seven days will not binding upon my client's company for the below schedule property. **SCHEDULE OF PROPERTY**:- Annamayya Dist. erstwhile YSR Kadapa District, Rayachoty Sub. Reg. Dist. Rayachoty Mandal & Municipality at Masapeta Village Polam in **Sy. No. 1** an extent of **57 Square Yards** out of Ac. 58-26 cents house bearing D.No. 21/54-1 **Bounded by:** East – Rasta, West - House of Japu, North - Site sold to Patan Nayimulla Khan, South - House of Mirja Baig **Measuring :** East - West (Length) = 41.5 feets North - South (Width) (eastern side) = 14.1 North - South (Width) (Western side) = 10.6 RCC building with doors, door frames, windows, almaras and all fittings attached to the building with easementary right. (Property covered under registered sale deed No. 4529/2023 (S.R.O. Raychoty)

C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **1) Shaik Khadar Basha** S/o **Shaik Nabi Sab, 2) Shaik Shareef Basha S/o Shaik Khadaru** R/o 4/217, Kothapalli, Rayachoty Town Post, Mandal, Annamayya Dt. under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within seven days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after seven days will not binding upon my client's company for the below schedule property. **SCHEDULE OF PROPERTY**:- Annamayya Dt. erstwhile YSR Kadapa Dt. Rayachoty sub. Reg. Dist. Rayachoty Mdl at Chennamukkapalli & Gramapanchayat in **Sy. No. 77/1A** an extent of **240 Square Yards** out of Ac. 3-09 cents **Bounded by:** East – Site of Shaik Mahaboob Basha, Shaik Jaleel Basha, West - Land of Shaik Abdul Sattar, North - Rasta, South - Rasta **Measuring :** East - West (Length) = 36 feets, North - South (Width) = 60 feets. R.C.C. Building with doors, door frames, windows, almaras and all fittings attached to the building with easementary right. (Property covered under registered sale deed No. 2236/1998 (S.R.O. Rayachoty)

C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **Shaik Moula Sab** S/o **Shaik Nuru Sab** R/o 5/174, Kummaramitta, Chennamukkapalli Post, Rayachoty Mdl, Annamayya Dt. under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within seven days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after seven days will not binding upon my client's company for the below schedule property. **SCHEDULE OF PROPERTY**:- Annamayya Dist. erstwhile YSR Kadapa District, Rayachoty Sub. Reg. Dist. Rayachoty Mandal at Chennamukkapalli Village Polam in **Sy. No. 1/3** an extent of **70 Square Yards** out of Ac.2-91 cents bearing D.No. 5/174 **Bounded by:** East – 8 cubits width Rasta, West - Land of Hussain Baig, North - Thatched hut of Ramija, South - Site of Shaik Ameerpeer, Shaik Kareemulla Basha **Measuring :** East - West (Length) = 52 1/2 feets, North - South (Width) = 12 feets. R.C.C. Building with doors, door frames, windows, almaras and all fittings attached to the building with easementary right. (Property covered under registered sale deed No. 6784/2021 (S.R.O. Rayachoty)

C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746

క్రీడా మైదానాన్ని కాపాడండి

● జూనియర్ కళాశాల విద్యార్థుల ధర్నా



తహసీల్దార్ శ్రావణితో మాట్లాడుతున్న దృశ్యం

వీరబల్లి, సెప్టెంబరు 5: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని క్రీడా మైదానం ఆక్రమణకు గురికాకుండా చూడాలని కళాశాల విద్యార్థులు ర్యాలీ చేయడంతో పాటు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 ఏళ్ల కిందట కళాశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఆ సమయంలో ఎవ్వరూ రాకుండా ప్రస్తుతం తమ స్థలం ఉందంటూ హద్దురాళ్లు నాటడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేపట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. తమకు దాతలు ఇచ్చిన 11.20 ఎకరాలకు సంబంధించి ధ్రువపత్రాలు ఉన్నాయని తహసీల్దార్ శ్రావణిని తెలియజేశారు. కాగా కళాశాల వద్ద నాటిన హద్దుల రాళ్లు తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పీఆర్‌సీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకు రవీంద్ర తెలిపారు. తహసీల్దార్ శ్రావణి మాట్లాడుతూ కళాశాల స్థలాన్ని ఎవ్వరూ ఆక్రమించలేదని, తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.75 వేలు ఆర్థికసాయం

చిట్వేలి, సెప్టెంబరు 5: నాగవరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ తరపున రూ.75 వేలను ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్ బాధితులకు అందజేశారు. ఈ మేరకు గురువారం నాగవరంలో అనారోగ్యంతో బాధపడుతున్న చెన్నకేశవస్వామి ఆలయ పూజారి భార్య జయమ్మకు 50 వేలు, అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న నాగవరంకు చెందిన మండి సూరిప్రకాష్‌రాజుకు గురువారం రూ.25 వేల చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటామని, అండగా ఉంటామని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రూపానందరెడ్డిలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పిస్తాం

గ్రామాలకు రవాణా సౌకర్యాలు కల్పించడమే తమ మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని నాగవరంలో రూ.6 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే శ్రీధర్, రూపానందరెడ్డిలను గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, నరసింహప్రసాద్, రెడ్డెయ్య, రమణ, ప్రసాద్‌రాజు, ధర్మయ్య, వెంకటరమణారెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు.

జగన్.. 'వరద రాజకీయాలు' మానుకో

● టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు

రైల్వేకోడూరు, సెప్టెంబరు 5: మాజీ ముఖ్యమంత్రి జగన్ విజయవాడ వరదల రాజకీయాలు మానుకోవాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెల రమేష్‌బాబు తెలిపారు. గురువారం రైల్వేకోడూరు పట్టణ టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ విపరీతమైన వరదలతో రాష్ట్ర ప్రజలు బాధపడుతుంటే సీఎం చంద్రబాబుపై, జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి బాబు విశ్వప్రయత్నం చేస్తుంటే.. ఇలా దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు శ్రీనివాసులు, శంకరయ్య, చిన్నయ్య, బల్లు క్రిష్ణ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వాగు పోరంబోకు ఆక్రమణ తొలగింపు

గాలివీడు, సెప్టెంబరు 5: ఆక్రమణకు గురైన వాగు పోరంబోకు స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు తహసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామంలో సర్వేనెంబర్ 1003లో 2.86 ఎకరాలు విస్తీర్ణం కలిగిన వారు పోరంబోకులో జరిగిన ఆక్రమణను రెవెన్యూ సిబ్బంది, పోలీసులతో కలిసి తొలగించామన్నారు. సదరు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేస్తూ తమవద్ద ఉన్న భూహక్కు పత్రాలు, ఆధారాలను తీసుకురావాలన్నారు. అనంతరం ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలాజీ, మండల సర్వేయర్ తిమ్మారెడ్డి, వీఆర్వో నిర్మల్, విలేజ్ సర్వేయర్, వీఆర్ఏ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అనుమతి తప్పనిసరి : సీఐ

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 5: మండలంలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీసుల అనుమతి తప్పసరిగా తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లె సీఐ వెంకటకొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో మత పెద్దల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లు ఉపయోగించాలన్నారు. చర్చీలు, మసీదుల వద్ద వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్రబాబు, గ్రామ పెద్దలు డాక్టర్ షఫీనాయక్, వెంకటరామరాజు, వెంకటాద్రి, చాన్‌బాషా, శ్రీనివాసులు, మల్లికార్జున పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: వినాయక విగ్రహాలను సిద్దవటం వద్దనున్న పెన్నా నదిలో నిమజ్జనం చేయాలని సీఐ కృష్ణంరాజునాయక్ అన్నారు. గురువారం తహసీల్దారు రమణమ్మ, ఎస్ఐ శివప్రసాద్‌తో కలిసి మండలంలో ఉన్న నిమజ్జన ప్రాంతాలను పరిశీలించారు. మండలంలో పెద్దఎత్తున విగ్రహాలను వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీసు, విద్యుత్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు ఏఈ ఉదయ్‌కుమార్, ఎస్ఐ శివప్రసాద్, ఈవోపీఆర్డీ రంగయ్య, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

నందలూరు, సెప్టెంబరు 5: మండల కేంద్రంలోని నందలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 14 మంది ఉపాధ్యాయులను రాజంపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అతికారి దినేష్ ఘనంగా సన్మానించి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు. అనంతరం 9, 10 తరగతుల విద్యార్థులకు తోట కేదార్‌నాథ్‌బాబు విద్యాసామగ్రి అందజేశారు.

విజయవాడకు రాయచోటి మున్సిపల్ సిబ్బంది



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

రాయచోటి టౌన్, సెప్టెంబరు 5: విజయవాడ వరదలో చిక్కుకున్న ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి రాయచోటి మున్సిపల్ సిబ్బందిని విజయవాడకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడను వరదలు చుట్టుముట్టడంతో అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ విదితమేనన్నారు. ఇందులో భాగంగానే మంత్రి రాంప్రసాద్‌రెడ్డి విజయవాడ ప్రజల కోసం ఆహార పొట్లాలతో పాటు పండ్లు, తాగునీరు పంపిణీ చేశారన్నారు. ప్రతిఒక్కరూ మానవత్వంతో తమవంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతోనే రాయచోటి నుంచి మున్సిపల్ సిబ్బందిని అక్కడికి పంపిస్తున్నట్లు తెలిపారు.

టీడీపీ ఇన్‌చార్జితో సీఐ భేటీ



రాజంపేటటౌన్, సెప్టెంబరు 5: రాజంపేట టీడీపీ అసెంబ్లీ ఇన్‌చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యంతో మన్నూరు సీఐ రమణ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయానికి వచ్చి బాలసుబ్రమణ్యంకు పుష్పగుచ్ఛం అందజేసి శాంతిభద్రతలపై చర్చించారు. గణేష్ ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు తాము అన్ని విధాల సహకరిస్తామని బాలసుబ్రమణ్యం సీఐకి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఎద్దల విజయసాగర్, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, మండల టీడీపీ నాయకులు మేకా నరసింహులు, ఊటుకూరు టీడీపీ నాయకులు చెంగల్‌రాయుడు, భువనగిరిపల్లె ఆలయ ధర్మకర్త టైల్స్ నరసింహ, మాజీ సర్పంచ్ ఎంఎల్ నారాయణ, డీలర్ల సంఘం అధ్యక్షుడు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు

రైల్వేకోడూరు, సెప్టెంబరు 5: గత నెల 31 నుంచి ఈ నెల 1 వరకు తిరుపతిలో జరిగిన ఖేలో ఇండియా మహిళా తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీల్లో జాతీయ స్థాయి పోటీల్లో ఎస్.వీ.కే స్పోర్ట్స్ అకాడమీకి చెందిన కె.అఖిల, బి.హారికలు జూనియర్ విభాగంలో బంగారు పతకాలు సాధించారని, సీనియర్ విభాగంలో టి.క్రిష్ణవేణి బంగారు పతకం సాధించిందని నిర్వాహకులు, కోచ్ పి.శివాజీ గురువారం తెలిపారు. వీరు ఖేలో ఇండియా తైక్వాండో జాతీయ స్థాయి పోటీలు దిండిగల్‌లో నిర్వహిస్తున్నారని ఈ పోటీలకు వారు ఎంపికయ్యారని తెలిపారు. గురువారం టీడీపీ ఇన్‌ఛార్జ్ ముక్కా రూపానందరెడ్డి తైక్వాండో క్రీడాకారులను అభినందించారు.

వేడుకగా గణేశుని విగ్రహ ఊరేగింపు

పెనగలూరు, సెప్టెంబరు 5: వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం బి.కొత్తపల్లెలో ప్రతిష్ఠించనున్న విగ్రహాన్ని గ్రామానికి తీసుకొచ్చారు. చాందినిబండిపై విగ్రహాన్ని ఉంచి ప్రత్యేక ఆకర్షణగా నిలబెట్టారు. డీజే సౌండ్ పాటలకు అనుగుణంగా దేవతామూర్తుల వేషధారణలు సంప్రదాయ పద్ధతిలో చేశారు. గ్రామంలోనికి విగ్రహం వచ్చే ముందు తలమంచి గిరీష్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు ప్రస్తుత ఛైర్మన్ చంద్రబాబురెడ్డి కర్పూరం దిష్టి తీసి కార్యక్రమాలను ప్రారంభించారు. హైస్కూల్ సమీపం నుంచి కొత్తపల్లి వినాయకుని మండపం వరకు దాదాపు అర కి.మీ. ఊరేగింపు కార్యక్రమానికి దాదాపు మూడు గంటల సమయం పట్టింది.

భాస్కర్ కళాశాలలో ఉపాధ్యాయ వేడుకలు



సర్వేపల్లి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

రామాపురం, సెప్టెంబరు 5: భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం గురువారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోహన్‌బాబు యూనివర్శిటీ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ప్రొఫెసర్ ధరణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ఛైర్మన్ మన్నూరు భాస్కర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసీఎస్ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ధరణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గురువులకు ఎల్లవేళలా గౌరవం ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసీఎస్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని అర్థం చేసుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు.

11 మంది జూదరుల అరెస్ట్

సుండుపల్లి, సెప్టెంబరు 5: మండలంలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బూడిదేటిపల్లి సమీపంలో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ రమణ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.6,420 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. పల్లెల్లో పేకాట, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

తిరుమలలో రామభక్తుల భజన

రైల్వేకోడూరు, సెప్టెంబరు 5: తిరుమలలోని అఖండ హరినామ సంకీర్తన భజన మందిరంలో గురువారం రైల్వేకోడూరుకు చెందిన శ్రీరామ భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు ప్రత్యేక భజనలు చేశారు. దేవుని పాటలు ఆలపించారు. ఇవి తిరుమలలోని భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ అధ్యక్షుడు దరిశా వెంకటరెడ్డి, సభ్యులు అదునుకోట నరసింహులు, జే.మనోహర్‌ఆచారి, పులపుత్తూరి రామసుబ్బారెడ్డి తదితర భక్తులు పాల్గొన్నారు.

రూ.14 వేలు ఆర్థిక సాయం

సుండుపల్లి, సెప్టెంబరు 5: విజయవాడ వరద బాధితులకు రూ.14 వేలు ఆర్థిక సాయం అందజేసినట్లు సబ్ రిజిస్ట్రార్ కేశవ ప్రకాష్, సూపరింటెండెంట్ ఈశ్వరయ్యలు గురువారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తెలిపారు. కార్యాలయ సిబ్బంది, స్టాంప్ రైటర్లు, దస్తావేజు లేఖర్లు ఈ ఆర్థిక సాయాన్ని ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్ అసోసియేషన్ పిలుపు మేరకు ఫోన్ పే ద్వారా అసోసియేషన్ పెద్దలకు అందజేశారు. అక్కడి పరిస్థితులు త్వరగా సాధారణ స్థితికి రావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిద్దవటం, సెప్టెంబరు 5: మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని కడప అర్బన్ ఏసీడీపీవో ఎస్.శోభారాణి పేర్కొన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ మండలంలోని భాకరాపేట సెక్టార్‌లో పేరయ్యగారిపల్లి మినీ వర్కర్(ఓసీ), మహబూబ్‌నగర్ (ఈడబ్ల్యూఎస్), భాకరాపేట(బీసీఏ), హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు దరఖాస్తులను ఈ నెల 17న సాయంత్రం 5 గంటల్లోపు కడపలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

పైపులైన్లకు మరమ్మతులు

ఒంటిమిట్ట, సెప్టెంబరు 5: సోమశిల వెనుకజలాల నుంచి ఒంటిమిట్ట చెరువుకు నిర్వహించే పైపులైన్లను, మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన ఇంజనీరింగ్ అధికారులు చేపట్టారు. గురువారం ఇంజనీరింగ్ నిపుణులు దెబ్బతిన్న పైపులైను వద్ద పనులు చేపట్టారు. వెంటనే నూతన పైపు లైను తీసుకువచ్చి పైపుకు మరమ్మతులు చేపట్టారు. పైపువద్ద సాంకేతిక కారణంగా వాచర్ దెబ్బతినడంతో వాటిని తొలగించి నూతన వాచర్ ఏర్పాటు చేపట్టారు. పైపులైను మరమ్మతులు జరుగుతున్న బందరుపల్లె ప్రాంతాన్ని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ వాసుదేవరెడ్డి, టీడీపీ నాయకులు హరినాథ్‌రెడ్డి, శివారెడ్డి, నటరాజ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీజీ టీకాలు వేయించుకోవాలి

రామాపురం, సెప్టెంబరు 5: మండలంలోని 60 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరూ బీసీజీ టీకాలు వేయించుకోవాలని రామాపురం ప్రభుత్వ వైద్యాధికారి వినోద్‌కుమార్, డాక్టర్ దివ్యశ్రీలు అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో గురువారం పలువురికి బీసీజీ టీకాలు వేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటసుబ్బయ్య, ల్యాబ్ సూపర్‌వైజర్ గంగన్న, శ్రావణి, నాగవేణి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

సుండుపల్లి, సెప్టెంబరు 5: అక్రమంగా మద్యం తరలిస్తుండగా 10 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ రమణ గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని మద్యం షాపు నుంచి 10 మద్యం బాటిళ్లు తీసుకొని పోతుండగా భైరవ గుట్ట సమీపంలో పెద్దినేని కాలువ సత్రానికి చెందిన రాజన్నను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సారా, మద్యం పల్లెలో అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

తాగునీటి కొళాయిలపై సర్వే

పుల్లంపేట, సెప్టెంబరు 5: మండల పరిధిలోని శ్రీరాములపేటలో తాగునీటి కొళాయిపై అధికారులు సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కొళాయి కనెక్షన్ ఉందా, నీళ్లు వస్తున్నాయా, మోటార్లతో నీరు పట్టుకుంటున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కొళాయి కనెక్షన్లపై అధికారులు సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేల్పులవారిపల్లెలో వైద్యశిబిరం

పుల్లంపేట, సెప్టెంబరు 5: మండల పరిధిలోని కొత్తపేట పంచాయతి వేల్పులవారిపల్లెలో గురువారం డాక్టర్ మనోజ్‌చంద్ర ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్‌తో పాటు సర్పంచ్ మణికంఠ, పంచాయతీ కార్యదర్శి గిరి, వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సూత్రాలు తెలియజేశారు. అనంతరం వైద్యశిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు.

చెన్నకేశవరెడ్డికి పీహెచ్‌డీ ప్రదానం



రామాపురం, సెప్టెంబరు 5: కడప జిల్లాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ కేఎస్‌ఆర్‌ఈ(ఏ)లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గడికోట చెన్నకేశవరెడ్డి విజ్ఞాన విశ్వవిద్యాలయం, వడ్లమూడి, గుంటూరు నుంచి పీహెచ్‌డీ పట్టాను పొందారు. సుద్దమళ్ల పంచాయతీ భయ్యారెడ్డిగారిపల్లెకు చెందిన ఈయన సముద్ర జలాల ప్రభావం కింద ఉన్న జియో-పాలిమర్ కాంక్రీట్ బలం, స్థిరత్వం, సూక్ష్మనిర్మాణ లక్షణాలను విశ్లేషించారు. ఈ పరిశోధన సముద్రతీర ప్రాంతాల్లో నిర్మాణాలకు కీలకమైన సమాచారాన్ని అందిస్తోంది. కేఎస్‌ఆర్‌ఈ(ఏ) మేనేజింగ్ డైరెక్టర్ చంద్ర ఓబులరెడ్డి, ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు చెన్నకేశవరెడ్డిని అభినందించారు.

'స్త్రీనిధి బకాయిలు చెల్లించాలి'

వీరబల్లి, సెప్టెంబరు 5: స్త్రీనిధి బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీఎం, ఏరియా కోఆర్డినేటర్ ఉదయ్, శ్రీనివాసులరెడ్డి కోరారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన గ్రామ సమాఖ్యల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక ఏపీయం ఖాదర్‌వలి, మేనేజర్ హరీశ్, సీసీలు నాగేంద్ర, కుళ్లాయప్ప, కృష్ణయ్య, సుభద్రమ్మ, వెంకటలక్ష్మి, రాజు, మరియమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.లక్ష సాయం

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 5: లక్కిరెడ్డిపల్లె అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో లైంగిక వేధింపులకు గురైన బాలిక కుటుంబానికి డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి రూ.లక్ష సాయం అందించారు. ఘటన జరిగిన రోజు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఆయన సోదరుడు గురువారం బాధిత విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలిక కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, పాప ఎంత వరకు చదువుకున్నా చదివిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. నిందితుడిని, ప్రిన్సిపల్‌ను జైలుకు పంపించామని, ఇళ్లకు వెళ్లిన విద్యార్థులు పాఠశాలకు హాజరై చదవుకోవాలని కోరారు. తల్లిదండ్రులు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా పిల్లలను అన్ని విధాల ఆదుకొనేందు జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించి అన్ని భద్రతలు ఏర్పాటు చేశామని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల యువనాయకుడు యనమల మదన్‌మోహన్, విష్ణువర్ధన్‌రెడ్డి, యోగాంజుల్‌రెడ్డి, గంగయ్య, నాగమల్లయ్య, ధనయాదవ్, విజయభ్యార్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, కిట్టు, పెద్దరెడ్డయ్యయాదవ్, ఓబులేసు, పవన్, గంగయ్య తదిత రులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

● ఐసీడీఎస్ ఏసీడీపీవో ఎన్.శోభారాణి

సిద్దవటం, సెప్టెంబరు 5: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భతులు, బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ ఏసీడీపీవో ఎన్.శోభారాణి అన్నారు. పౌష్టికాహార మహోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని మాధవరం-1 పంచాయతీ పార్వతీపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.శ్రీవిద్య, ప్రథమ డిస్టిక్ కోఆర్డినేటర్ యు.స్వరూపరాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు ఎస్ఐకి ఆహ్వానం

పెనగలూరు, సెప్టెంబరు 5: మండల కేంద్రంలోని పి.కొత్తపల్లె గ్రామంలో గ్రామ ప్రజలు 10 రోజుల పాటు చవితి ఉత్సవాలు జరుపుకునేందుకు కార్యచరణ రూపొందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవిప్రకాష్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

చిత్తూరు (సెంట్రల్): విద్యారంగంలో ఉపాధ్యాయులు అందించిన ఉత్తమ సేవలకు పురస్కారాలు లభించాయి. చిత్తూరులోని జడ్పీ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే థామస్, మేయర్ అముద, జేసీ విద్యాధరి తదితరులు 59 మంది ఉపాధ్యాయులను సన్మానించి, మెమెంటో, ప్రశంసాపత్రాలు అందించారు. సన్మానం అందుకున్న వారు..



హెచ్ఎం హస్సన్ బాషా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చిత్తూరు



హెచ్ఎం కేటగిరీ: ఎ.నారాయణ, శ్రీరామాపురం జడ్పీహెచ్ఎస్, పెద్దపంజాణి మండలం - ఎ.బాలచైతన్య, ముదరందొడ్డి జడ్పీహెచ్ఎస్, వి.కోట మండలం - బి.రామణరావు, నెల్లిపట్ల జడ్పీహెచ్ఎస్, బైరెడ్డిపల్లె మండలం - ఆర్.భారతి, ఎంసీహెచ్ఎస్, కేజీబీవీ, చిత్తూరు - టీఎన్ రమ, ప్రిన్సిపాల్, ఏపీఎంఎస్, పుంగనూరు - వెంకటనాగేశ్వర్, అడవిబుదుగూరు జడ్పీహెచ్ఎస్, కుప్పం - ఎ.శ్రీనివాసులు, జంబాడ జడ్పీహెచ్ఎస్, విజయపురం మండలం - బి.అరుణ్‌కుమార్, ఎం.పైపల్లి జడ్పీహెచ్ఎస్, ఐరాల మండలం - భాస్కర్‌రావు, 14 కండ్రిగ జడ్పీహెచ్ఎస్, యాదమరి మండలం

స్కూల్ అసిస్టెంట్ కేటగిరి: ఆర్ఎస్ మురళీ కృష్ణరాజు, కార్వేటినగరం జెడ్పీహెచ్ఎస్ (జి) - బి.సునీత, దేవళంపేట జడ్పీహెచ్ఎస్, వెదురుకుప్పం మండలం



స్కూల్ అసిస్టెంట్ కేటగిరి: కె.మాలిక్ మొయినుద్దీన్, పూనేపల్లి జడ్పీహెచ్ఎస్, పెనుమూరు మండలం - కె.నాదముని, పూతలపట్టు జడ్పీహెచ్ఎస్ - ఎంజీ శ్రీనివాసన్, వావిల్‌తోట జడ్పీహెచ్ఎస్, పూతలపట్టు మండలం - ఎన్.సిద్దయ్యశెట్టి, తలపులపల్లి జడ్పీహెచ్ఎస్, పూతలపట్టు మండలం - ఎస్.జగన్నాథరెడ్డి, యాదమరి జడ్పీహెచ్ఎస్ - సి.త్రివేణి, యాదమరి జడ్పీహెచ్ఎస్ - టీజీ రాజేష్, గూడూరుపల్లి జడ్పీహెచ్ఎస్, పుంగనూరు మండలం - ఎం.రఘుపతి, శంకరాయలపేట జడ్పీహెచ్ఎస్, పెద్దపంజాణి మండలం - బి.మంజులరాణి, గంటావూరు ఎంపీపీఎస్, పలమనేరు మండలం - ఇ.జాఫర్ బాషా, బొమ్మయ్యగారిపల్లె జడ్పీహెచ్ఎస్, రొంపిచెర్ల మండలం - ఎన్.శేఖర్, గరిగచేనుపల్లె జడ్పీహెచ్ఎస్, కుప్పం మండలం



స్కూల్ అసిస్టెంట్ కేటగిరి: ముక్కు చలపతి, లింగాపురం జడ్పీహెచ్ఎస్, వి.కోట మండలం - యు.వెంకటరామయ్య, పలమనేరు జీహెచ్ఎస్ - ఎస్.కాలేషు మస్తాన్, తాళంబేడు జడ్పీహెచ్ఎస్ - ఎస్.ఎం.ప్రభురాం, రామకుప్పం జడ్పీహెచ్ఎస్ - నాదముని, చవరంబాకం జడ్పీహెచ్ఎస్, నింద్ర మండలం - బి.లక్ష్మీపతి, జౌనిపల్లి జడ్పీహెచ్ఎస్, వి.కోట మండలం - ఆర్.సిద్దారెడ్డి, రాళ్లబుదుగూరు జడ్పీహెచ్ఎస్, శాంతిపురం మండలం - కె.షణ్ముగం, గంగమాంబపురం జడ్పీహెచ్ఎస్, విజయపురం మండలం - ఎస్.కె.హేమలత, గోవిందపురం ఎంపీపీఎస్, వి.కోట మండలం - ఆర్.రమేష్‌బాబు, గిరింపేట ఎంసీహెచ్, చిత్తూరు



ఎస్జీటీ విభాగం: ఎస్.జ్యోతి, కొత్తవెంకటాపురం ఎంపీపీఎస్, జీడీ నెల్లూరు మండలం - బి.లత, వరదరాజులపల్లి ఎంపీపీఎస్, చిత్తూరు మండలం - పి.వరదయ్య, కొట్రకోన ఎంపీపీఎస్, జీడీ నెల్లూరు మండలం - కె.గోవిందయ్య, కత్తెరపల్లి ఎంపీపీఎస్, కార్వేటినగరం మండలం - జె.రాబర్టు జయశీలన్, దేవకండ్రిగ ఎంపీపీఎస్, కార్వేటినగరం మండలం - ఇ.కోదండయ్య, ఈవీడీపురం ఎంపీయూపీఎస్, పాలసముద్రం మండలం - కె.భువనేశ్వర్‌రెడ్డి, తెల్లగుండ్లపల్లె ఎంపీయూపీఎస్, తవణంపల్లె మండలం - కె.సుశీలమ్మ, ఎన్ఆర్‌పల్లె ఎంపీపీఎస్, తవణంపల్లె మండలం



ఎస్జీటీ విభాగం: ఎం.ఎన్.శేఖర్, పెరియంబాడి ఎంపీపీఎస్, యాదమరి మండలం - టి.జానకి, తాళంబేడు ఎంపీపీఎస్, యాదమరి మండలం - సీఎం జయశ్రీ, గాండ్లకొత్తూరు ఎంపీపీఎస్, యాదమరి మండలం - కె.సుశీల, కొట్టాలం ఎంపీపీఎస్, యాదమరి మండలం - ఇ.మార్కొండయ్య, చీపురపల్లి ఎంపీపీఎస్, బంగారుపాళ్యం మండలం - ఎం.జ్ఞానశేఖర్‌నాయుడు, దేవకండ్రిగ ఎంపీపీఎస్, కార్వేటినగరం మండలం - ఎం.కోమల, ఎగువకంతల చెరువు ఎంపీపీఎస్, బంగారుపాళ్యం మండలం - హెచ్.త్రిలోక్ చందు, చీపురపల్లి ఎంపీపీఎస్, బంగారుపాళ్యం మండలం - జి.జమునరాణి, టీఎన్‌వీఆర్‌పురం ఎంపీపీఎస్, పాలసముద్రం మండలం - కె.వంశీకృష్ణ, ఎల్లసముద్రం ఎంపీపీఎస్, విజయపురం మండలం - జి.జయశంకర్, నేతంకండ్రిగ ఎంపీపీఎస్, నగరి మండలం - డి.లోకేష్, తంబిగానిపల్లి ఎంపీపీఎస్, కుప్పం మండలం - జి.నారాయణ, పలమనేరు జీహెచ్ఎస్ - ఎం.ఆర్.సునంద, కొట్టాలం ఎంపీపీఎస్, యాదమరి మండలం - కె.మంజుల, చిత్తూరు ఎంసీపీఎస్ - కె.జానకి, బాలనత్తం ఎంపీయూపీఎస్, రామకుప్పం మండలం - ఎ.కేశవులు, డీకేపల్లి ఎంపీపీఎస్, కుప్పం - బి.సుజాత, గండ్రాజుకుప్పం ఎంపీపీఎస్, నగరి మండలం

జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో చెకుముకి సైన్స్ సంబరాలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

చిత్తూరు (సెంట్రల్), సెప్టెంబరు 5: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు గురువారం జడ్పీ సమావేశ మందిరంలో జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. డీఈవో దేవరాజు, ఏపీసీ వెంకటరమణారెడ్డి, డీవైఈవో చంద్రశేఖర్, యూటీఎఫ్, జేవీవీ నాయకులు రమణ, బాలచైతన్య పాల్గొన్నారు.

బెస్తపల్లెలో బాలికకు డెంగీ



బావిని పూడ్చి వేయాలని సూచిస్తున్న రామచంద్రారెడ్డి

ఐరాల, సెప్టెంబరు 5: మండలంలోని 35యర్లపల్లె పంచాయతీ బెస్తపల్లెకు చెందిన భానుప్రకాష్ కుమార్తె జ్యోతిర్మయి(11)కి డెంగీ సోకినట్లు జిల్లా సహాయ మలేరియా నివారణ అధికారి రామచంద్రారెడ్డి, జిల్లా సబ్ యూనిట్ మలేరియా అధికారి పీరు సాహెబ్ తెలిపారు. వారు గురువారం గ్రామాన్ని సందర్శించి, పారిశుధ్యాన్ని పరిశీలించారు. గ్రామస్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పలువురికి జ్వర పరీక్షలు నిర్వహించారు. అక్కడక్కడా నిల్వ ఉన్న నీటిలో అబేట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న బావిని పూడ్చి వేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. బాలికకు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఇంటి వద్దే వైద్యం చేయిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్ మల్లీశ్వరి వారి వెంట ఉన్నారు.

నలుగురు దొంగల అరెస్టు

● రూ.3 లక్షల సొత్తు స్వాధీనం



నిందితులను అరెస్టు చూపుతున్న సీఐ శ్రీనివాసులు

బంగారుపాళ్యం, సెప్టెంబరు 5: చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే పనుల వద్ద రోడ్డు నిర్మాణానికి వినియోగించే సెంటరింగ్ ఇనుప షీట్లను గతనెల 31వ తేదీ గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. హైవే మేనేజర్ ఫిర్యాదు మేరకు బంగారుపాళ్యం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. బుధవారం పాలేరు ఫ్లైఓవర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన బైరెడ్డిపల్లి మండలం జంగాల అగ్రహారానికి చెందిన నేతాజీ, చిత్తూరు రూరల్ మండలం కమ్మపల్లికి చెందిన కుమార్, ప్రకాష్, వేణుగోపాల్‌లను అదుపులోకి తీసుకుని విచారించారు. నేరం అంగీకరించడంతో అరెస్టు చేశారు. వారి వద్ద రూ.3 లక్షల విలువ చేసే ఇనుప షీట్లు, రూ.9 లక్షల విలువ చేసే టాటా వాహనాన్ని, రూ.4 లక్షల విలువ చేసే రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

ఎర్రచందనం రూటు మారింది!

● చెన్నై నుంచి గౌహతికి తరలిస్తున్న 140 దుంగల సీజ్

● ఐదుగురు స్మగ్లర్లు, లారీ డ్రైవర్, క్లీనర్లను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్

తడ, సెప్టెంబరు 5 :చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై పట్టపగలు ఎర్రచందనం స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. చెన్నై నుంచి ఎర్రచందనం అక్రమంగా రవాణా జరుగుతుందన్న సమాచారం జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులకు అందింది.సీఐ సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓ బృందం జాతీయ రహదారిపై నిఘా పెట్టింది.గురువారం మధ్యాహ్నం సమయంలో చెన్నై నుంచి తడ వైపు ఓ వేగనార్ కారు ముందు వెళ్తుండగా దాని వెనుకనే ఒక ఐసర్ కంటైనర్ లారీ వెళ్తుండటాన్ని గుర్తించి టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెంట పడ్డారు.వేగంగా వెళ్తున్న లారీని, కారును తడ మండలం బోడిలింగాలపాడు మలుపు దాటిన తరువాత టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ముందుగా కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు.లారీలోని డ్రైవర్‌ను, క్లీనర్‌ను అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. కంటైనర్ లారీలో ముందుపక్క అట్ట బాక్స్‌లు వెనుక ఎర్రచందనం దుంగలు ఉండటం గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇచ్చి అప్పటికప్పుడు అక్కడికక్కడే పంచనామా నిర్వహించారు. సుమారు 140 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని నిమిషాల వ్యవధిలోనే అక్కడ నుంచి ఆ వాహనాలను, స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్కడ నుంచి తరలించుకువెళ్లారు. దీనిపై సీఐ సురేష్‌కుమార్‌రెడ్డిని వివరాల కోసం ప్రశ్నించగా ఆయన వివరాలు తెలిపేందుకు నిరాకరించారు.



స్మగ్లర్లు వినియోగించిన కారు - ఎర్రచందనంతో పట్టుబడ్డ లారీ

చెన్నై వదిలి గౌహతికి వెళ్లడమా...?

చైనా, జపాన్ దేశాల్లో విపరీతమైన డిమాండ్ వున్న ఎర్రచందనాన్ని దశాబ్దాలుగా చెన్నైకి తరలించి అక్కడినుంచి ఇతర దేశాలకు స్మగ్లింగ్ చేస్తుంటారు.అయితే గురువారం పట్టుబడ్డ ఎర్రచందనం చెన్నై వదిలి గౌహతికి వెళ్లడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చైనా, జపాన్‌కే కాకుండా ఏ దేశానికి రవాణా అవుతోందా అని ఆరా తీస్తున్నారు.

పొన్నూరులోని వెండి దుకాణంలో భారీ చోరీ

గాదంకి టోల్‌ప్లాజా వద్ద పట్టుబడ్డ ఇద్దరు నిందితులు - పరారీలో మరో ఇద్దరు - కారుతోపాటు రూ.30 లక్షల ఆభరణాల స్వాధీనం



పట్టుబడిన నిందితులు - పొన్నూరు పోలీసులకు ఆభరణాలు అప్పగిస్తున్న చంద్రగిరి పోలీసులు

చంద్రగిరి, సెప్టెంబరు 5: గుంటూరు సమీపంలోని పొన్నూరు పట్టణంలో ఉన్న ఓ వెండి దుకాణంలో భారీ చోరీ జరిగింది. వీరిలో ఇద్దరు నిందితులను గాదంకి టోల్‌ప్లాజా వద్ద పట్టుకున్నారు. మరో ఇద్దరు పరారవగా, కారుతోపాటు రూ.30లక్షల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పొన్నూరు పట్టణం గాంధీబొమ్మ సెంటర్‌కు సమీపంలోని తోటలమ్మ గుడి పక్కనే వెండి, బంగారు ఆభరణాలు విక్రయించే ధనలక్ష్మీ జ్యూవెలర్స్ ఉంది. బుధవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఓ కారులో ఆరుగురు వ్యక్తులు వచ్చి దుకాణం షట్టర్ పగలగొట్టి లోనికి చొరబడ్డారు. అనంతరం ఆభరణాలను మూటలు కట్టి కారులో వేస్తుండగా, ఆ వీధిలో వినాయక చవితి పండుగకు పందిళ్లు వేస్తున్న కేజీఎన్ యూత్ సభ్యులు గమనించారు. యువకులు దుకాణం వద్దకు వెళ్లడంతో దుండగులు పారిపోయేందుకు యత్నించారు. యువకులు ధైర్యంచేసి వెంటాడి రతన్ సింగ్ అనే దుండగుడిని పట్టుకున్నారు. ఇతడిని విడిపించడానికి ఇద్దరు దుండగులు కారు దిగి వచ్చారు. యువకులపై దాడి చేయగా, వారు ప్రతిఘటించడంతో పరారయ్యారు. సమాచారం అందుకున్న అర్బన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పట్టుబడ్డ రతన్ సింగ్‌ని అదుపులోకి తీసుకుని విచారించారు. అతడిచ్చిన సమాచారంతో కారు దిగిన ఇద్దరు నిందితులను తెనాలిలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుల సెల్‌ఫోన్ ఆధారంగా కారులో పరారైనవారు బెంగళూరుకు వెళుతున్నట్లు గుర్తించి చంద్రగిరి పోలీసులకు సమాచారం ఇచ్చారు. చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి తన సిబ్బందితో వెళ్లి గాదంకి టోల్‌ప్లాజా వద్ద నిఘా ఉంచారు. నిందితులు ప్రయాణిస్తున్న కారు గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో రాగానే టోల్‌ప్లాజా సిబ్బందితో కలిసి వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఇద్దరు అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు పరారయ్యారు. కారును పరిశీలించగా, రూ.30 లక్షల విలువైన వెండి ఆభరణాలు కనిపించాయి. కారుతోపాటు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను, కారు, ఆభరణాలను చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పొన్నూరు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు గురువారం రాత్రి 10 గంటల సమయానికి చంద్రగిరికి చేరుకున్నారు. వీరికి ఇద్దరు నిందితులు, ఆభరణాలు, కారును చంద్రగిరి పోలీసులు అప్పగించారు.

బంగారుబల్లి కనిపించింది



తిరుమల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): శేషాచలం కొండల్లో అరుదుగా కనిపించే బంగారుబల్లి గురువారం ముగ్గురు వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ల కెమెరాలకు చిక్కింది. పక్షుల ఫొటోలు తీయడానికి తిరుపతి సమీపంలోని కళ్యాణి డ్యాం అటవీ ప్రాంతంలో తిరుగుతున్న ఫొటోగ్రాఫర్లు కార్తీక్‌సాయి, ఐనేష్ సిద్దార్థ, గోపి లక్కల దీనిని చూసి క్లిక్ మనిపించారు. అంతరించిపోతున్న బంగారుబల్లి పశ్చిమ కనుమల్లో ప్రధానంగా తిరుమల కొండల్లో లోతట్టు ప్రాంతాల్లో మాత్రమే సంచరిస్తుంటుంది. మూడు దశాబ్దాల కిందట బీ.వి. రమణ బంగారు బల్లిని ఫొటో తీయగా, రెండేళ్ల కిందట కార్తీక్ సాయి దీన్ని కెమెరాలో చిత్రించారు. ఇప్పుడు మళ్లీ కళ్యాణిడ్యాం ప్రాంతంలో బంగారుబల్లి దర్శనమిచ్చింది.

గట్టువారిపల్లె వద్ద ఏనుగుల సంచారం



ఏనుగులు ధ్వంసం చేసిన వరి పొలం

సోమల, సెప్టెంబరు 5: మండలంలోని గట్టువారిపల్లె సమీప పొలాల వద్ద బుధవారం రాత్రి ఏనుగులు సంచరించాయి. దీంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గట్టువారిపల్లె చెరువుకోన సమీపంలో రెండు రోజులుగా మకాం వేసిన ఏనుగులు పగలు అడవిలో ఉండి రాత్రి పొలాలను తొక్కి ధ్వంసం చేస్తున్నాయి. కొందరి మామిడి తోటలో డ్రిప్ పరికరాలు, మామిడి కొమ్మలు విరి చేశాయి. సురేంద్ర, వెంకట్రామయ్యకు చెందిన వరి పొలాలను తొక్కివేశాయి. కాగా నెల క్రితం ఈ ప్రాంతంలో వేసిన వరి నాట్లను అప్పట్లో ఏనుగులు తొక్కేశాయి. తర్వాత మళ్లీ ఇప్పుడు నాట్లు వేశారు. ప్రస్తుతం మళ్లీ ఏనుగులు రావడంతో రైతులు దిక్కుతోచక తలలు పట్టుకుంటున్నారు. అటవీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మఠం భూముల్లో అక్రమ నిర్మాణాల తొలగింపు



ఎక్స్‌కవేటర్లతో తొలగిస్తున్న అక్రమ నిర్మాణాలు

తిరుపతి రూరల్, సెప్టెంబరు 5: తిరుపతి రూరల్ మండలం అవిలాల లెక్క దాఖలా వేదాంతపురం పంచాయతీ విద్యుత్‌నగర్ సర్వే నెంబరు 364, 368/1లోని హథీరాంజీ మఠం భూముల్లో అక్రమ నిర్మాణాలను గురువారం తెల్లవారుజామున రెవెన్యూ అధికారులతో కలసి భారీ పోలీసు బందోబస్తు నడుమ ఎక్స్‌కవేటర్ల సాయంతో మఠం అధికారులు తొలగించారు. ఈ సర్వే నెంబర్లలో మఠానికి సంబంధించి దాదాపు 26 ఎకరాల భూమి (364లో 18-90 ఎకరాలు, 368/1లో 7.70ఎకరాలు) ఉంది. ఈ భూముల్లో శివానాయక్ తన అనుచరులతో కలసి శ్రీస్వామి హథీరాంజీ బావాజీ మఠం పరిరక్షణ సమితి పేరుతో సంస్థను ఏర్పాటు చేసి.. హథీరాం బావాజీ ఆలయ శాశ్వత నిర్మాణంతోపాటు పలు తాత్కాలిక రేకుల షెడ్లను నిర్మిస్తున్నారు. ఇదేస్థలంలో ఓ అమ్మవారి ఆలయ నిర్మాణం కూడా చేపడుతున్నారు. అత్యంత ఖరీదైన మఠం భూములు 26 ఎకరాలు ఆక్రమణకు గురవుతుందన్న సమాచారంతో కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఎస్పీతో మాట్లాడి బలగాలను భారీగా మొహరించి.. అక్రమ నిర్మాణాల తొలగింపునకు చర్యలు చేపట్టారు. ఆర్డీవో నిశాంత్‌రెడ్డి, లా అండ్ ఆర్డర్ ఏఎస్పీ రవిమనోహర్ ఆచారి తదితరుల నేతృత్వంలో దాదాపు 10 ఎక్స్‌కవేటర్ల సాయంతో ఈ అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ నిర్మాణాల కోసం ఉపయోగించిన సిమెంటు రాయి, ఇతర వేస్ట్ మెటీరియల్‌ని ట్రాక్టర్ల ద్వారా అక్కడినుంచి పూర్తిస్థాయిలో తొలగించారు. మరో వైపు శివానాయక్ తన అనుచరులతో కలసి కూల్చివేతను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. కాగా ఆలయాల నిర్మాణాలను మాత్రం తొలగించలేదు.

మఠం పేరుతో సంస్థ ఏర్పాటు చట్టరీత్యానేరం

హథీరాంజీ మఠానికి సంబంధం లేని వ్యక్తులు మఠం పేరుతో సంస్థను ఏర్పాటు చేయడం చట్టరీత్యానేరం. శివానాయక్, హరిప్రసాద్‌నాయక్, కిశోర్‌నాయక్ తమ అనుచరులతో కలసి విద్యుత్‌నగర్‌లోని మఠం భూముల్లో నిర్మాణాలను చేపట్టారు. పనులు ఆపేందుకు ప్రయత్నించగా మఠం సిబ్బందిపై దౌర్జన్యం చేశారు.శివానాయక్ సంస్థపేరుతో గుడి నిర్మాణం కోసం బంజారా కులస్తులను మోసగించి, వారివద్ద డబ్బులు వసూలు చేయడంతోపాటు భూమిని కబ్జా చేసేందుకు మహంత్ అర్జున్‌దాస్ సంతకాన్ని ఫోర్జరీ చేసి తప్పుడు దానపత్రంతో కోర్టులు, అధికారుల ద్వారా లబ్ధి పొందేందుకు ప్రయత్నించారు. ఈభూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా లేఅవుట్ వేసి ప్లాట్లని విక్రయించి.. సామాన్య ప్రజలను మోసం చేశారన్న సమాచారం ఉంది. దీంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశాం. ప్రజలు కూడా మఠం భూములను కొని, మోసపోవద్దు.

- కేఎస్ రామారావు,
హథీరాంజీ మఠం పరిపాలనాధికారి


రామసముద్రం: హేమలతకు ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్


మదనపల్లె: ఉపాధ్యాయురాలికి జ్ఞాపిక అందిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా


పీలేరు: సన్మానం అందుకున్న విశ్రాంత ఉపాధ్యాయులు


బి.కొత్తకోట: బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో గురువులకు సన్మానం

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

● గురుపూజోత్సవాల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 5: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం స్థానిక బుగ్గకాలువలోని ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో గురుపూజోత్సవం నిర్వహించారు. మదనపల్లె నియోజకవర్గం రామ సముద్రం, మదనపల్లె రూరల్, నిమ్మనపల్లె, మదనపల్లె పట్టణంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు దుశ్శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న స్థాయి ఉద్యోగం నుంచి పీఎం స్థాయికి ఎదగడంలో గురువు పాత్ర ఎంతో ఉంటుందన్నారు. గురువులు ఇచ్చిన సూచనలు, క్రమశిక్షణ, మార్గ దర్శకాలు భవిష్యత్‌లో ముందుకు నడిపిస్తాయని తెలిపారు. అనం తరం ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలతోపాటు మెమెంటో లు ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు హేమలత, ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, పఠాన్ మహమ్మద్‌ఖాన్, టీడీపీ నాయకులు షంషీర్, నాదేళ్ల శివన్న, రామకృష్ణ, ఆర్‌జే వెంకటేష్, స్వామి, శ్రీనివాసు లు, కౌన్సిలర్ నాగార్జునబాబు(గాంధీ), ఎస్టీయూ నాయకులు మధు, పురం వెంకటరమణ, యూటీఎఫ్ నాయకులు గాలి రవీంద్ర, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయలు పాల్గొన్నారు. ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గొల్లపల్లెలోని శ్రీరస్తు కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విశ్రాంత డీఈవో నరసింహులును సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్స్‌కు సమావేశ మందిరం, మెడిటేషన్‌కు హాలుకు కావాల్సిన స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమానికి మదనపల్లెకు చెందిన జ్ఞానోదయ కరస్పాండెంట్ ప్రసాద రావు భోజన వితరణ చేయగా, ఎస్‌ఎస్ జ్యువెలరీస్ పూలహారాలు, శాలువలు వితరణ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు మణికంటి నారాయణ, సహాధ్యక్షుడు సీఆర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు ఎం.రెడ్డెప్ప, ప్రధానకార్యదర్శి గురు నారాయణాచారి, కోశాధికారి పీసీ తిమ్మయ్య, సభ్యులు జగన్‌మోహన్, కుమారస్వామి, మగ్బూల్‌బాషా, శివప్రసాద్, కృష్ణమూర్తి, మహిళా అధ్యక్షురాలు డి. శకుంతలమ్మ, శాంతమ్మ, కవి పోతబోలు రెడ్డెప్ప, పాల్గొన్నారు.

వాల్మీకిపురం: మండల కేంద్రంలోని పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సావిత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఆదర్శ ప్రాయుడు సర్వేపల్లె రాధాకృష్ణన్ అని ఆయన సేవలు విద్యారంగానికే తలమానికమన్నారు. దేశభవిష్యత్తును తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయ వృత్తిపై ఉందన్నారు.

పెద్దమండ్యం: తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ అన్నారు. పెద్దమండ్యం ప్రాథమిక పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఎంఈవోలు మనోహర్, రామకృష్ణ, ఉపాధ్యాయ సంఘ నాయకులు సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కురబలకోట: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల చైర్మన్ ద్వారకనాథ్, ప్రిన్సిపాల్ యువరాజ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రంగాచార్యులు, శాంతమ్మ, వెంకటరమణ, మధుసూదన్‌లను సన్మానించారు. ముదివేడు, కురబలకోట, అంగళ్ళుతెట్టు పాఠశాలల్లో ఎంఈవో ద్వారకనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. మండల పరిధిలో 13మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు.

తంబళ్లపల్లె: మండలంలోని రేణుమాకులపల్లె ఉన్నత పాఠశాల కార్యక్రమంలో ఎంఈవో త్యాగరాజు కేకు కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీలేరు: ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు శ్రీధర్ స్వామి, మనోరంజని, హేమలత, సుధాకర్ రెడ్డిని పీలేరు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. స్థానిక మెయిన్ స్కూలులో మానవత సంస్థ ఆధ్వర్యంలో 28 మంది రిటైర్డు ఉపాధ్యాయులను సన్మానించారు. పీలేరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నటరాజన్ రాయచోటిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, ఎంఈవోలు లోకేశ్వర రెడ్డి, పద్మావతమ్మ, మానవత సంస్థ చైర్మన్ రామచంద్ర, అధ్యక్షుడు శెట్టిసుబ్రహ్మణ్యం, కార్యదర్శి బీవీ సురేశ్, సభ్యులు పోతంశెట్టి రమేశ్, రహత్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం: పీటీఎం మోడల్ స్కూల్లో ప్రిన్స్‌పాల్ శివకుమారి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. విజయగణపతి కళ్యాణ మండపంలో ఎంఈవో నారాయణ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేశారు. ఎంపీడీవో కె.ఎన్.బాలాజీ, ఈవోపీఆర్డీ యోగానంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట: మోడల్‌స్కూల్‌లో ఎంఈవో రెడ్డిశేఖర్ మాట్లాడుతూ ఎవరు ఏ స్థాయిలో వున్నా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను స్మరించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్‌లు శ్రీనూనాయక్, వాసుదేవ రావు, కస్తూరిబా ఎస్వో విశ్వలత, ఉపాధ్యాయులు మునిరెడ్డి, ప్రవల్లిక, గాయిత్రి, ప్రత్యూష, హెచ్‌ఎం ఖాజాపీర్. స్కూల్‌కమిటీ చేర్మన్ రూహీజాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండ: మండలంలోని అన్ని పాఠశాలల్లో గురుపూజోత్సవం నిర్వహించారు.

కలకడ: మండలంలోని పాఠశాలల్లో గురు పూజోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎం చెంగల్‌రాయులు, ప్రిన్సిపాల్ మలాంషా వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామసముద్రం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఆర్ .బీబీ, చెంగలరాయాచారి, సరస్వతిదేవి, ఇ. నరసింహులు, ఎం.కేశవకుమార్, బి.జ్యోతి, పి.మనోహర్‌రాజు, వి. దివాకర్, జడ్పీ హైస్కూల్‌కు సంబంధించి ఎం.నాగరత్నమ్మ, ఎం. గాయత్రి, ఎస్.అఫ్రోజ్, వీఈ. శాంతకుమారి, ఎస్.బాలాజీ, పద్మావతమ్మ, కె.ప్రభాకర్‌రావు, ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన జి.విజయలక్ష్మి, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ మస్తానీబీ మదనపల్లెలో జరిగిన గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందుకున్నారు. రాజంపేట పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గురుపూజోత్సవాల్లో రామసముద్రం తూర్పు ప్రథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు.

కలికిరి: మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వి. నీలకంఠయ్య జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం రాయచోటిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు చామకూరి శ్రీధర్, డీఈవో శివప్రకాష్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఎంఈవోలు కరీముల్లా, నాగార్జున రెడ్డి, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ తీగల దొంగ పట్టివేత

పెద్దమండ్యం, సెప్టెంబరు 5: వ్యవసాయ బోర్ల వద్ద విద్యుత్ తీగలు చోరీ చేస్తున్న వ్యక్తిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మండలంలోని పాపేపల్లి గ్రామ పంచాయతీ గురివిరెడ్డిగారిపల్లి దోసెలవంక సమీపంలోని వ్యవసాయ బోరువద్ద ఉన్న విద్యుత్ తీగలను చోరీ చేస్తున్న ఓ వ్యక్తిని బుధవారం రాత్రి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కలకడ, సెప్టెంబరు 5: విద్యుదాఘాతానికి గురై చికిత్స పొందుతున్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. మండలంలోని దేవళ్లపల్లె పంచాయతీ దిగువ దళితవాడకు చెందిన ఓబులేశు (46) గత నెల 29న విద్యుదాఘాతానికి గురై గాయపడ్డాడు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో ఇద్దరు అరెస్టు

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 5: ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బు వసూలు చేసిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పడంతో మొకం మురళీకృష్ణ, కదిమి రమణ, భరద్వాజ్‌తో పాటు 15 మంది వద్ద ఒక్కరి నుంచి రూ. 2. 50 లక్షలు వసూలు చేశాడు. మూడు నెలలు ట్రైనింగ్ ఇచ్చి వారికి జీతాలు ఇవ్వకుండా మోసం చేశారు. బాధితుడు భరద్వాజ్ ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

110 మందికి కంటి పరీక్షలు

వాల్మీకిపురం, సెప్టెంబరు 5: వాల్మీకిపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 110మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు, అద్దాలు పంపిణీ చేశారు. అలాగే 25 మందిని తిరుపతి అరవింద కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వినయశ్రీ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కలికిరిలో హిందూ ఐక్యత సభ

కలికిరి, సెప్టెంబర్తు 5: స్థానిక సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం హిందువుల ఐక్యత సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హిందువులందరినీ కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో అభయ్ హిందూ సేన వ్యవస్థాపకులు రాధా మనోహర్ దాస్ స్వామీజీ ప్రసంగిస్తారని వివరించారు. ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకూ వివిధ కార్యక్రమాలుంటాయని, హిందూ బంధువులందరూ హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 98853 56901 నంబరులో సంప్రదించాలని కోరారు.

బస్టాండులో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

కలకడ, సెప్టెంబరు 5: ఆర్టీసీ బస్టాండులో అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించి పూర్తి చేయిస్తామని పీలేరు ఆర్టీసీ డీఎం బండ్ల కుమార్ తెలిపారు. గురువారం ఆయన కలకడ ఆర్టీసీ బస్టాండును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్టాండులో మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం కల్పనకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ సివిల్ ఏఈ లక్ష్మీనారాయణ, హెచ్‌సీ పీవీఆర్ రెడ్డి పాల్గొన్నారు.

వరదసహాయక పనులలో బి.కొత్తకోట అధికారులు

బి.కొత్తకోట, సెప్టెంబరు 5: వరదసహాయక చర్యలలో బి.కొత్తకోట అధికారులు పాల్గొంటున్నారు. నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, ఆర్ఐ శ్రీనివాసులు, టౌన్‌ప్లానింగ్ సెక్రటరీ సందీప్ విజయవాడ చేరుకొని శాంతినగర్ ఏరియాలో స్థానిక సిబ్బంది సాయంతో పారిశుధ్యపనులు, ఆహారం, తాగునీరు, మందుల సరఫరా తదితర పనులు పర్యవేక్షిస్తున్నారు. మూడు రోజులుగా ఈ విధులలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.

విద్యార్థి దశ నుంచే మొక్కల సంరక్షణ అలవాటు కావాలి

కలికిరి, సెప్టెంబర్తు 5: విద్యార్థులు చదువుకునే దశ నుంచే మొక్కలు నాటి పరిరక్షించడం అలవర్చుకోవాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సూచించారు. స్థానిక నల్లారి అమరనాథ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వనమహోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైస్కూల్‌లో ఓపెన్ ఆడిటోరియం ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తికి ఆయన సానుకూలంగా స్పందించారు. సోమల మార్గంలో విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం రెండు విద్యా సంస్థల ఆవరణల్లో ఆయన మొక్కలు నాటారు. కలికిరి సర్పంచ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రెడ్డి

యల్లయ్య, జనసేన ఇన్‌చార్జిలు దినేష్, అస్లాం, నాయకులు నిజాముద్దీన్, రెడ్డివారి యోగేష్ రెడ్డి, రమేష్ చెట్టి, రెడ్డెప్ప రెడ్డి, సతీష్‌కుమార్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వైజాగ్ బాషా, మధు, రాజేష్, గోపి పాల్గొన్నారు.

ఆలయాల భూములను పరిరక్షించాలి

ఆలయ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

గురువారం తనను కలుసుకున్న దేవాదాయ శాఖ జిలా అధికారి విశ్వనాథ్, ఎండోమెంట్ అధికారి మంజుల, ఇతర అధికారులతో ఆయన మాట్లాడారు. ఆలయ భూములతోపాటు శ్రీవాణి ట్రస్ట్ నిధులు మం జూరయిన ఆలయాల జాబితాను సమీక్షించారు. నియోజకవర్గంలో ధూప, దీప నైవేద్యం పథకం అమలవుతున్న ఆలయాల వివరాలను పరిశీలిం చారు. ఆలయాలకు ట్రస్టు బోర్డుల నియామ కాలపై అధికారులకు సూచనలిచ్చారు. రెడ్డెమ్మ ఆలయ ఈవో మంజుల, అధికారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు సహకరించండి

●తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ నేత దాసరిపల్లి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, సెప్టెంబరు 5: నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకరించాలని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ నేత దాసరిపల్లి జయచంద్రారెడ్డి మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘ స్వరూప్‌కు వినతిపత్రం అందజేశారు. మదనపల్లెలోని కార్యాలయంలో గురువారం పలు సమస్యలపై చర్చించారు. పారిశ్రా మిక కారిడార్ల ఏర్పా టు విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నియోజకవర్గంలో వైసీపీ హయాంలో అన్యాక్రాంతమైన, కబ్జాలకు గురైన వేలాది ఎకరాల భూములను గుర్తించి బాధితులకు అందేలా చొరవ తీసుకోవాలని సూ చించారు. ఆయన వెంట నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త సీడు మల్లికార్జుననాయుడు, టీడీపీ నేత మంత్రి గిరిధర్‌రెడ్డి ఉన్నారు.

అంగళ్లు మాజీ కార్యదర్శిపై విచారణ చేయాలి

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 5: గత ప్రభుత్వ హయాంలో అంగ ళ్లు పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన ఎంటీజీ ప్రసాద్ ప్రజలకు చాలా ఇబ్బందులకు గురిచేశాడని, ప్రస్తుతం చిత్తూరుజిల్లా గంగ వరం మండలంలో ఈవో ఆర్డీగా పని చేస్తున్నారని , అంగళ్లులో ఆయన చేసిన అక్రమాలపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు గురువారం టీడీపీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు పి. సురేంద్ర యాదవ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మా ణాల అనుమతులకు లంచాలు వసూలు చేయడంతోపాటు, వారికి నకిలీ రశీదు ఇచ్చారన్నారు. రియల్టర్ల నుంచి పంచాయతీకి రావాల్సిన ప్లాన్ అప్రూవల్ వాటాను కూడా మింగేశారడని ఆరోపించారు. కన్వర్షన్ లేకపోయినా వ్యవసాయ భూముల్లో గృహనిర్మాణాలకు అనుమతులు ఇచ్చేశాడన్నారు. ఇంటి పన్ను పేరుతో మోసం చేశాడన్నారు. ం అక్రమాలు బయటకు రాకుండా రాజకీయంగా ప్రజలపై ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని కోరారు.

పవన్ కళ్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేకం

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 5: రెండు రాష్ట్రాల్లోని వరద బాధితులకు రెండుకోట్లు విరాళం ప్రకటించిన ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మానవత్వానికి నిదర్శనం అనిన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షై ఫోర్స్ మహేష్ అన్నారు. గురువారం ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వ హించారు. అనంతరం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ రాష్ట్రంలోని 400 పంచాయతీల అభివృద్ధికి రూ.4 కోట్లు విరాళంగా ప్రకటించిన ఘనత పవన్ కళ్యాణ్‌కే దక్కుతుందన్నారు. దేశరాజకీయ చరిత్రలో ఒక రాజకీయపార్టీ నాయకుడు రూ. 5 కోట్లు తన సొంత నిధులు విరాళంగా ప్రకటించడం ఇదే ప్రథమమని గుర్తు చేశారు. ఇలాంటి నాయకుడిని ఆదర్శంగా తీసుకుని ప్రజా సేవకు పునరంకితం కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు అమరానారాయణ, నాయకులు రామ్మూర్తి, చిరంజీవి, రమణ, అయాజ్, పవన్,పాల్గొన్నారు.

నీటితొట్టెలో పడి బాలిక మృతి


బాలిక మృతదేహం

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 5: ప్రమాదవశాత్తు నీటి తొట్టెలో పడి ఓ బాలిక మృతి చెందింది. వలసపల్లె గ్రామ పంచాయతీ మొలకలదిన్నెకు చెందిన సునీతకు ఇద్దరు పిల్లలు. భర్త చనిపోవడంతో ఆమె కూలి పనులు చేసుకుంటూ పిల్లలను పోషించుకుంటోంది. ఆమె కూతురు నవ్యశ్రీ(9) కొద్దిగా బుద్ధిమాంద్యం ఉంది. గురువారం సునీత ఇంట్లో వంట చేసుకుంటుండగా నవ్యశ్రీ నీటితొట్టెలో పడి పోయింది. కొంతసేపటి తరువాత కూతురు కోసం చుట్టుపక్కల వారి సాయంతో వెతకగా నీటి తొట్టెలో పడి కనిపించింది. 108లో బాలికను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తాలుకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చవితి వేడుకలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 5: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ తెలిపారు. గురువారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద మట్టి వినాయకుడి విగ్రహాలనే ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మండపాల వద్ద పెద్దశబ్దాలతో లౌడ్ స్పీకర్లలో పాటలు, సంగీతం


పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

పెట్టరాదన్నారు. డీఎస్పీ కొండయ్య నాయుడు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా మత సామరస్యం పాటించాలన్నారు. అనుమతి లేని చోట్ల గణేష్ మండపాలు ఏర్పాటు చేయరాదన్నారు. ప్రతి మండపం వద్ద ఇద్దరు వలంటీర్లు తప్పనిసరిగా వుండాలని, ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ షార్టు సర్క్యూట్ కాకుండా వైరింగ్ చేయాలన్నారు. నిమజ్జనం సమయంలో రంగులు చల్లుకోవడాన్ని తగ్గించి, ఎలాంటి గొడవలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. చెరువులు కుంటల్లో నిమజ్జనం సమయంలో ఎలాంటి అపశ్రుతి కలుగకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, ముగ్గురు సీఐలు, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం: వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుఅనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని తహసీల్దార్ సయ్యద్ అహ్మద్, ఇన్‌చార్జ్ ఎస్ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. పెద్దమండ్యం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఎంపీడీవో శ్రీధర్‌రావు, ట్రాన్స్‌కో ఏఈ శంకర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఖాన్, మండల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నిమ్మనపల్లి: మటి ప్రతిమలకు మాత్రమే పూజలు చేయాలని తహసీల్దార్ ధనంజయులు సూచించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో విగ్రహ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి గొడవలు లేకుండా సామరస్యంగా పండుగను జరపుకోవాలన్నారు. రాత్రి 10 గంటల తరువాత మైకులు పెట్టరాదని పండుగను రాజకీయం చేసి గలాటాలు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. విగ్రహాలను సమీపంలోని కుంటలు, చెరువులలో నిమజ్జనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం : మండలంలోని మల్లెల గ్రామంలో ఎస్ఐ నరసింహుడు పర్యటించి వినాయక చవితి నిర్వహణపై పలు సూచనలిచ్చారు. రాజకీయాలకు తావు లేకుండా చే ప్రశాంత వాతావరణంలో వేడుకలు చేసుకోవాలని గ్రామస్తులకు తెలియ చేశారు.

బి.కొత్తకోట: వినాయక చవితి నేపథ్యంలో గణేష్ విగ్రహాల ఏర్పాటు కోసం రాష్ట్ర హోంశాఖ ఏర్పాటు చేసిన సింగల్‌విండో విధానాన్ని ఉత్సవ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని బి.కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి సూచించారు. గురు వారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పట్టణ ప్రముఖులతో కలిసి పీస్‌కమిటీ సమావేశం నిర్వ హించారు. తహసీల్దార్ శ్రీధర్‌రావు, ఆర్ఐ బాలాజీ, నాయకులు కుడుం శ్రీనివాసులు, నారాయణస్వామిరెడ్డి, బంగారువెంకట్రమణ, పట్టణ ఆర్యవైశ్య, కాపు ప్రతినిధులు పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్: వినాయక చవితి పండుగ సందర్భంగా సేదా ఫౌండేషన్ ద్వారా ఉచితంగా వినాయక మట్టి ప్రతిమలు, మొక్కలు, పూజ సామగ్రి పంపిణీ చేస్తున్నట్లు తాజ్ హోటల్ పఠాన్ ఖాదర్ ఖాన్ తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక బెంగళూరు బస్టాండ్ సమీపంలోని తాజ్ హోటల్ వద్ద వాటిని స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

తూకాల్లో తేడాలు రాకుండా చూసుకోండి

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 5: చౌకదుకాణాలకు సరఫరా చేసే సరుకుల తూకాల్లో తేడాలు రాకుండా చూసుకోవాలని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశించారు. గురువారం స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణంలోని సివిల్ సప్లైస్ గోదామును సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం, చక్కెర బస్తాలను తూకం యంత్రంపై తూచి బరువు పరిశీలించారు. గోదాములో, రిజిస్టర్‌లో స్టాకు వివరాలను సరిచూశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ సీజ్ చేసి గోదాముకు తరలించిన బియ్యం విషయమై ఆరా తీశారు. ఇక్కడి నుంచి మదనపల్లె అర్బన్, రూరల్, నిమ్మనపల్లె, రామసముద్రం, బి.కొత్తకోట మండలంలోని చౌక దుకాణాలకు ఏయే సమయాల్లో స్టాకును రవాణా చేస్తారు, వాటి ఇండెంట్లు ఎలా రాస్తారు తదితర విషయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజాబీ, గోదాము డీటీ సుబ్రమణ్యం, ఆర్ఐ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సకాలంలో అందించాలి

పెద్దమండ్యం, సెప్టెంబరు 5: నిత్యావసర సరుకులు సకాలంలో పంపిణీ చేయాలని రేషన్ డీఎస్‌వో రఘురాం సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సయ్యద్ అహ్మద్, రెవిన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలోని సిద్దవరం, శివపురం గ్రామాల పరిధిలో నెట్‌వర్క్ సమస్య ఉందని తహసీల్దార్ తెలిపారు. సమావేశం అనంతరం సిద్దవరం, శివపురం గ్రామాల్లో పర్యటించారు. శివపురం గ్రామ పరిధిలో బిఎస్‌ఎన్‌ఎల్ సెల్‌టవర్ పనులు పూర్తిఅయినట్లు గ్రామస్తులు తెలిపారు.మండల సర్వేయర్ హసీన్‌తాజ్, ఆర్ఐ రమేష్, వీఆర్‌వోలు నవాజ్, శ్రీనివాసులునాయుడు, షక్రూ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో మౌలిక వసతులు కల్పించాలి

నిమ్మనపల్లి, సెప్టెంబరు 5: కేజీబీవీల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో రమేష్ సూచించారు. గురువారం మండలంలోని ముష్టూరు పంచాయతీలోని కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన పాఠశాల పరిసర ప్రాంతాలను, వంట గదిని పరిశీలించి మెనూపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి సౌకర్యాలు, భోజనంలో నాణ్యత వంటి లోపాలు ఉన్నా తనకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.


పౌష్టికాహార మాసోత్సవాల్లో ఐసీడీఎస్ సిబ్బంది, చిన్నారులు, తల్లులు

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

పెద్దమండ్యం, సెప్టెంబరు 5: పౌష్టికా హారంతోనే గర్భిణులకు, తల్లీ పిల్లలకు ఆరోగ్యమని అంగన్‌వాడీ సూపర్‌వై జర్ నౌజీయాబేగం తెలిపారు. మండ లంలోని పాపేపల్లి గ్రామ పంచాయతీ గురివిరెడ్డిగారిపల్లి అంగన్‌వాడీ కేంద్రం లో గురువారం పౌష్టికాహార మాసోత్స వాలు నిర్వహించారు. స్థానిక అంగన్ వాడీ కార్యకర్త లక్ష్మీదేవి, పాపేపల్లి, సి.గొల్లపల్లి అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం: మండలంలోని రంగసముద్రం అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో భాగ్యమ్మ అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి పౌష్టికాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 5: మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి సాధిస్తోందని రాజంపేట పార్లమెంటు బీజేపీ ఇన్‌చార్జి చంద్రమౌళి అన్నారు. స్థానిక నీరుగట్టువారి పల్లెలో గురువారం పట్టణ బీజేపీ అధ్యక్షుడు బర్నేపల్లె రవికుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ కూడా ఇంత పారదర్శకంగా, నిజాయితీగా సభ్యత్వ నమోదు చేసింది లేదన్నారు. బీజేపీలో చేరాలని ఆసక్తి ఉన్నవారు ఈ నెంబరుకు 8800002024కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి గోపాల్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, రాజంపేట జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు భువనేశ్వర్ సత్య, కృష్ణయ్యవర్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి కోసూరి భవానీ, మురళీమోహన్, కొండయ్య, బి.రెడ్డిప్రసాద్, వేణుగోపాల్, శబరి, సంతోష్, శ్రీకాంత్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

'కృష్ణా' పరిరక్షణ అథారిటీ ఏర్పాటు చేయాలి

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 5: కృష్ణానది కరకట్ట, బుడమేరు వాగు, కొండవీటి వాగు, మున్నేరు వాగు, తమ్మిలేరు వాగు, ఇతర డ్రెయిన్లు, స్ట్రీములు ఒకప్పుడు ఆసియాలోనే అతి పెద్ద దైన కొల్లేరు మంచినీటి సరస్సుపై ఉన్న ఆక్రమణలతోపాటు, ఆయా వాగులు, వంకల్లో పూడికను ఒక నెలలోగా తొలగించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ప్రత్యేక శాశ్వత వ్యవస్థ ఏర్పాటు చేయాలని విడుదలై చిరుతైగల్ కట్చి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం శివప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరదలు, పోలవరం వంటి డ్యాంలు ఇతర జలాశయాల నుంచ కలిగే ముప్పు అధ్యయనం, నివారణకు ఒక ప్రత్యేక శాశ్వత అథారిటీని వెంటనే నియమించాలని విజ్ఞపి చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక వీకేసీ పార్టీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.

విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 5: నేటి సమాజంతో యువత రక్తదానం చేసి పలువురి ప్రాణాలు కాపాడాలని శ్రీనివాస డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి తెలి పారు. గురువారం గురుపూజోత్సవం పురస్కరించుకుని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో విద్యార్థులు రక్తదానం చేశారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 105 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ బి.కృష్ణారెడ్డి, ఏవో వెంకట రమణారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు జి.గౌతమ్‌రెడ్డి, బాబులాల్, భాస్కరాచారి, కేఎస్ ప్రసాద్, వాసుదేవ, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచశాంతికి కృషి చేయాలి

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 5: ప్రపంచశాంతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ ఆర్. గురుప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో పేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వన్ బిలియన్ యూత్ ఫర్ పీస్ అనే కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యుద్ధాలను నివారించేలా, అణ్వాయుధాలకు వ్యతిరేకంగా పోరాడుతామని విద్యార్థులతో పేస్ సంస్థ ప్రతినిధి వీఎస్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు రీలింగ్ యూనిట్లు మంజూరు చేయాలి

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 5: మదనపల్లెలో అర్హులైన చేనేతలకు రీలింగ్ యూనిట్లు మంజూరు చేయాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిరికల్చర్ కాలనీ వద్ద రీలింగ్ యూనిట్ల ఏర్పాటుకు స్థలం చదును చేస్తుండగా బహుజన యువసేన నాయకులు అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సిరికల్చర్ అధికారితో ఫోన్‌లో మాట్లాడుతూ మదనపల్లెలో రీలింగ్ యూనిట్లను అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. దీనిపై హైకోర్టులో కేసు వేయగా నెంబర్ వచ్చిందన్నారు. అర్హులకు రీలింగ్ యూనిట్లు మంజూరు చేసేంత వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలపై దాడి సహించం

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 5: టీడీపీ కార్యకర్తలు, నాయకులపై అకారణంగా దాడి చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హెచ్చరించారు. గురువారం స్థానిక సర్వజన బోధనాస్పత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ నాయకుడు నారాయణను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా పెంచుపాడు టీడీపీ నాయకుడు రాజశేఖర్ స్వామి మాట్లాడుతూ కొందరు వైసీపీ నాయకులు నారాయణపై దాడి చేసి తల పగులగొట్టారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు నష్టం కలిగించే ఎవరినైనా వదిలి పెట్టమని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను అదేశిస్తామన్నారు. నారాయణకు మెరుగైన వైద్యచికిత్స అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వరదబాధితుల కోసం...విరాళాల సేకరణ

బి.కొత్తకోట, సెప్టెంబరు 5: విజయవాడ వరదబాధితుల సహాయార్థం ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యల్.ప్రసాద్ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు గురువారం విరాళాలు సేకరించారు. పట్టణంలోని రంగసముద్రం రోడ్డు, జ్యోతిచౌక్, పీటీయం రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. డొనేషన్ బాక్సులను చేతపట్టి దుకాణదారులు, వాహనచోదకులు, ప్రజల నుంచి నగదును సేకరించారు. వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్రనాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వరదబాధితులకు సంఘీభావంగా జ్యోతిచౌక్‌లో విధ్యార్థుల మానవహారం